# క్రైమ్ మిర్రర్®

THE — Voice of Anti Corruption

15 ANNIVERSARY

హైదరాబాద్
27-5-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 54

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# క్యాబినెట్ విస్తరణలో వారికి నో ఛాన్స్..?

## కేసీ వేణుగోపాల్‌తో ముగిసిన రేవంత్ భేటీ...హాజరైన పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్.




- పీసీసీ కూర్పుపైనా చర్చించిన నేతలు.
- అందుబాటులో ఉండాలన్న వేణుగోపాల్.
- నేడు కూడా ఢిల్లీలోనే ఇద్దరు నాయకులు.
- ఆయారాం గయారాం లకు అవకాశం లేదు?
- కొందరు ఆశావహులకు మొండి చెయ్యే?

**క్రైమ్ మిర్రర్, పొలిటికల్ బ్యూరో**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) కార్యవర్గం కూర్పు, ఖాళీగా ఉన్న మంత్రి పదవుల భర్తీపై అధ్యక్షుడు బీ. మహేశ్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఆదివారం పార్టీ పెద్దలతో చర్చించారు. విదేశీ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఢిల్లీ చేరుకున్నారు. ఆయనను ముఖ్యమంత్రితో పాటు పీసీసీ అధ్యక్షుడు కలిసి, పీసీసీ కార్యవర్గంలో ఎవరెవరికి అవకాశం కల్పించాలనేది వివరించారు. రాష్ట్ర మంత్రివర్గంలో ఏ కులం వారికి పదవులు ఇవ్వాలనే విషయం కూడా చర్చించినట్లు తెలిసింది. గత మూడు నెలలుగా ఇదిగో అదిగో అంటూ వాయిదా వేస్తున్నారు తప్పితే మంత్రి వర్గ విస్తరణ కార్యరూపం దాల్చడం లేదు.

- మిగతా 2వ పేజీలో



## నంబాల ఎన్‌కౌంటర్ జరిగిందిలా..

### కూలంకషంగా వివరించిన మావోయిస్టు లేఖ..

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :**

తమ పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్‌ను పోలీసులు బలగాలు పట్టుకొని, కాల్చి చంపాయిని సీపీఐ (మావోయిస్టు) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. నారాయణపూర్ జిల్లా మాడ్ ప్రాంతంలోని గుండెకోట్ అడవిలో 2026 మే 21 న ఆయన చనిపోయారని ధృవీకరించింది. ఆయనతోపాటు, ఆ ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన అమరవీరుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది.

**ఎన్‌కౌంటర్.. అంతకు ముందు జరిగింది ఇదీ..**

దండకారణ్యం కమిటీ విడుదల చేసినట్టు చెబుతున్న ప్రకటనలో

- మిగతా 2వ పేజీలో

## నేటినుంచి టిడిపి మహానాడు

- భారీగా ఏర్పాట్లు చేసిన తమ్ముళ్లు
- తరలివచ్చిన మంత్రులు...నాయకులు
- సభా ప్రాంగణంలో పారపట్టిన మంత్రి నిమ్మల
- సైకిల్ యాత్రగా బయలుదేరిన మంత్రి సవిత
- మూడ్రోజుల పండగ కోసం నేడ చంద్రబాబు రాక

**కడప,(క్రైమ్ మిర్రర్):** మాజీ సిఎం వైఎస్ జగన్ ఇలాఖాలో టిడిపి మహానాడుకు అంతా సిద్ధం అయ్యింది. గత ఐదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న టిడిపి, అధికారం వచ్చిన తరవాత జరుగుతున్న తొలి మహానాడు కావడంతో శ్రేణులు మంచి ఊపులో ఉన్నారు.




మిగతా 9లో

## ఎటూ తేలని పదవులు..

- ఢిల్లీ నుంచి రేవంత్ రెడ్డి తిరుగు ప్రయాణం
- 30 న మరోసారి ఢిల్లీకి రావాలని పిలుపు

**క్రైమ్ మిర్రర్, పొలిటికల్ బ్యూరో :** తెలంగాణ లో మంత్రివర్గ విస్తరణ మూడు అడుగులు ముందుకు ఆరు అడుగులు వెనక్కి అన్న చందంగా ఉంది. పదవుల పంపకం పై స్పష్టత లేకపోవడంతో మరోసారి ఈ నెల 30 వ తేదీన ఢిల్లీకి రావాలని కాంగ్రెస్ అధిష్ఠానం

మిగతా 2లో





మిగతా 7లో

## కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కెసిఆర్ అన్నారు

- 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం
- మిగులు ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



## భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

- మనకు హాని కలిగించే చర్యలతోనో సరి
- భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే
- పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి
- గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు

**గాంధీనగర్,(క్రైమ్ మిర్రర్):** భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని..

## అందాల పోటీలకు 200 కోట్లు

- రైతన్నలకు మాత్రం మొండిచేయి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు

మిగతా 2లో

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు...

### తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్సీ కవిత

- ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ చర్యలని ఆరోపణ
- సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ క్రీడలో భాగమేనని విమర్శ
- బీఆర్ఎస్ నేతలకు వరుస నోటీసుల వెనుక రాజకీయ కుట్ర ఉందన్న కవిత
- ఎన్ని ఇబ్బందులు పెట్టినా తట్టుకుంటామని ధీమా

మిగతా 7లో



## రానున్నమూడ్రోజులు భారీ వర్షాలు

- ఉభయ తెలుగు రాష్ట్రాలకు హెచ్చరిక
- హైదరాబాద్‌లో భారీ వర్షంతో ట్రాఫిక్ కష్టాలు

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** రానున్న మూడు రోజుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది.

మిగతా 2లో

# క్యాబినెట్ విస్తరణలో వారికి నో ఛాన్స్..?

ఆదివారం జరిగిన సమావేశంలో అన్ని అంశాలు, కులాలవారీగా సమీకరణపై వేణుగోపాల్ కు వివరించారని సమాచారం. పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి, ఏ విషయం మళ్లీ చెబుతానని వేణుగోపాల్ ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. ఎప్పుడు పిలిచినా వెంటనే వచ్చేందుకు ఢిల్లీలోనే అందుబాటులో ఉండాలని చెప్పారు. ఆయన సూచన మేరకు ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు సోమవారం కూడా ఢిల్లీలోనే ఉండనున్నారు. మంత్రివర్గంలో చోటు కోసం ఎవరికి వారుగా తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రితో సహా ఇప్పుడు 11 మంది మంత్రివర్గంలో ఉన్నారు. మరో ఆరు ఖాళీలను భర్తీ చేసేందుకు ఎప్పటికప్పుడు పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ తో ముఖ్యమంత్రి చర్చలు జరుపుతున్నారు కాని స్పష్టత రావడం లేదు.

### మీనాక్షీ నటరాజన్ బెంచ్ మార్క్..

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్, మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం కూర్పు, జిల్లా, బ్లాక్, మండల కమిటీల పై ఒక స్పష్టతకు వచ్చారని తెలుస్తున్నది. 2017 సంవత్సరం వరకు పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారని విశ్వసనీయవర్గాలు చెబుతున్నాయి. ఆయారాం గయారాం లకు ఎట్టి పరిస్థితుల్లో పదవుల్లో చోటివ్వకూడదని దృఢ నిశ్చయానికి వచ్చినట్టు తెలుస్తుంది. దీంతో గోడ దూకిన పలువురు నాయకుల గొంతులో పచ్చి వెలక్కాయ పడిందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

### నెలల తరబడి చర్చోపచర్చలు...

గత కొద్ది నెలలుగా పీసీసీ కార్యవర్గంపై చర్చలు జరుగుతున్నాయి... తప్పితే కార్యవర్గం జాబితా బయటకు రావడం లేదు. గతంలో మాదిరి సిఫారసులు, పైరవీల ప్రకారం కాకుండా విధేయత, ప్రజల్లో తిరిగే వారికి ఇవ్వనున్నారని తెలుస్తున్నది. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఇద్దరు పేర్లను ఖరారు చేసినట్లు సమాచారం. అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, మాదిగ కులానికి చెందిన ఎస్ ఏ సంపత్ కుమార్, ఖైరతాబాద్ డీసీసీ ప్రెసిడెంట్ డాక్టర్ సీ రోహిన్ రెడ్డిని వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఎంపిక చేసినట్లు చెబుతున్నారు. ఇద్దరు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సన్నిహితంగా మెలుగుతున్నారు. కుల జనాభా దామాషా ప్రకారం సంపత్ పేరును పరిగణనలోకి తీసుకున్నారని సమాచారం. అందరితో కలివిడిగా ఉంటూ, పార్టీ కోసం పనిచేస్తున్నందున రోహిన్ ను రాష్ట్ర కమిటీ లోకి తీసుకుంటున్నారని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్ర కమిటీతో పాటు జిల్లా, బ్లాక్, మండల కమిటీల ఎంపికకు భారీ కసరత్తు జరుగుతోంది. పక్కాగా వడపోస్తున్నారు. 2017 సంవత్సరాన్ని బెంచ్ మార్క్ గా తీసుకున్నారని, ఆ సంవత్సరం వరకు పార్టీలో ఉన్నవారు ఎవరు? ఆ మరుసటి సంవత్సరం నుంచి పార్టీనే అంటి పెట్టుకుని పనిచేస్తున్నవారు ఎవరెవరు? అనే లెక్క తీశారని తెలిసింది. అలాంటి బయోడేటా దరఖాస్తులను మొదటి ప్రాధాన్యంలో పెట్టినట్టు చెబుతున్నారు. ఇలాంటి వారికి పదవులు ఇవ్వడంతో మరింతగా పార్టీ పటిష్టమవుతుందనే భావనలో మీనాక్షీ నటరాజన్ ఉన్నారని అంటున్నారు. పదవులు దక్కించుకున్న తరువాత హవా చెలాయించకుండా ఉండేందుకు ప్రతి నెలా రిపోర్టులు ఇవ్వాలని షరతు విధిస్తారని తెలుస్తున్నది. సుమారు 30 ప్రశ్నలతో రిపోర్టు రూపొందించి, వాటికి సమాధానాలు పూరించి ఆన్ లైన్ లో పంపాల్సి ఉంటుంది. ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ సిఫారసు చేశారని పదవులు ఇచ్చే సంస్కృతికి చెక్ పడే పరిస్థితులే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ నిర్ణయం పలువురు ముఖ్య నాయకులకు ఏమాత్రం మింగుడు పడడం లేదు లేదు, కాని ఏం చేయలేని పరిస్థితి. పార్టీ ఫస్ట్ అనే విధంగా ఆమె నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారని ఆమె వ్యవహార శైలి తెలిసినవారు చెబుతున్నారు. గుజరాత్ లో పార్టీ ముఖ్యమైన బాధ్యతలు అప్పగించడంతో అక్కడే మీనాక్షీ మకాం వేశారు. నాలుగు రోజుల క్రితం కూడా ఆమె జూమ్ మీటింగ్ నిర్వహించి, పార్టీ కార్యక్రమాలపై సమీక్షించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టుల్లో తన ముద్ర స్పష్టంగా ఉండాలనే దిశగా ఆమె ఉన్నట్లు స్పష్టమవుతున్నది.



# ఎటూ తేలని పదవులు..

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు బీ. మహేశ్ గౌడ్ లకు సూచించింది. దీంతో రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం తిరిగి హైదరాబాద్ కు బయలుదేరారు. రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ గత మూడు నాలుగు నెలలుగా ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తున్నది. ఈ పర్యటనలో పదవుల పంపకం పై స్పష్టత వస్తుందని ఎమ్మెల్యేలు ఆశించారు. కానీ చర్చలు తప్ప ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. 30న మరోసారి తెలంగాణ కాంగ్రెస్ నాయకులు అధిష్ఠానంతో సమావేశం కావాలని నిర్ణయించారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ఢిల్లీలో లేకపోవడంతో టీపీసీసీ కార్యవర్గ ఎంపిక నిర్ణయంయం వాయిదా పడింది. 30 న మరోసారి ఢిల్లీకి రావాలని సీఎం రేవంత్ రెడ్డికి , టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు అధిష్ఠానం పెద్దలు సూచించారు. సోమవారం సాయంత్రం ముఖ్యమంత్రి, పీసీసీ అధినేత మంత్రి పదవుల పంపకంపై రాహుల్ గాంధీతో కొద్దిసేపు చర్చించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేకపోవడంతో చర్చలు వాయిదా వేశారు. మరుసటి సమావేశంలో అందరితో చర్చించి ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అప్పటి దాకా ఆశావహులు వేచి ఉండక తప్పదు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం జూన్ 2 నాటికి మంత్రివర్గ విస్తరణ ముహూర్తం ఖారారు చేసే అవకాశం ఉంది.



# నంబాల ఎన్‌కౌంటర్ జరిగిందిలా..

(మొదటి పేజీ తరువాయి)

ఎన్‌కౌంటర్ జరిగిన తీరు తెన్నులను వివరించారు. తమ పార్టీ ప్రధాన కార్యదర్శి బీఆర్ దాదా (బసవరాజ్) మాడ్ ప్రాంతంలో ఉన్నారని పోలీసులకు ముందే తెలుసని పేర్కొన్నారు. మాడ్ ప్రాంతంలోని వివిధ విభాగాలకు చెందిన కొందరు పోలీసులకు లొంగిపోయారని, వారు ఎప్పటికప్పుడు తమ రహస్యాలను వారికి చేరవేస్తూ వచ్చారని పేర్కొన్నారు. కామ్రేడ్ బీఆర్ దాదాను లక్ష్యంగా చేసుకుని జనవరి, మార్చిలో రెండు భారీ ఆపరేషన్లు నిర్వహించారు. అవి సక్సెస్ కాలేదు. వాటి తర్వాత ఇటీవలి ఒకటిన్నర నెలలుగా ఆ యూనిట్ నుంచి ఆరుగురు పోలీసుల ముందు లొంగిపోయారు. దాదా భద్రతలో ప్రధాన బాధ్యత వహించిన సీవైపీసీ సభ్యుడు కూడా వారిలో ఉన్నాడు. ఈలోపే మాడ్ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన యునిఫైడ్ కమాండ్ సభ్యుడు కూడా ద్రోహిగా మారాడు. ఇది పోలీసుల పనిని సులభం చేసింది. ఈ వ్యక్తుల కారణంగా పార్టీ పెద్ద నష్టాన్ని చవిచూడాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

### మే 17న మొదలు..

పోలీసులు పక్కా ప్రణాళిక ప్రకారం.. మే 17 నుంచి నారాయణపూర్, కొండగావ్ డీఆర్జీ సిబ్బందిని ఓర్చా నుంచి మోహరిస్తూ వచ్చారు. 18 న, దంతేవాడ, బీజాపూర్, బస్తర్ ఫైటర్స్ నుండి డీఆర్జీ సిబ్బంది లోకి చేరారు. 19 వ తేదీ ఉదయం 9 గంటలకు, వారు మా యూనిట్ సమీపానికి వచ్చారు. ఆపరేషన్‌కు ఒక రోజు ముందు, అంటే 17 న మా యూనిట్ లోని ఒక పీపీసీ సభ్యుడు తన భార్యతో సహా పారిపోయాడు. దానితో మా శిబిరాన్ని మార్చాం. 19 వ తేదీ ఉదయం పోలీసు దళాలు సమీప గ్రామానికి చేరాయన్న వార్త అందింది. దీంతో మేం అక్కడి నుంచి కూడా బయల్దేరాం. మార్గమధ్యంలో ఉదయం పది గంటలకు పోలీసులతో మొదటి ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. ఆ తర్వాత రోజంతా ఐదు ఎన్‌కౌంటర్లు జరిగాయి. వీటిలో ఎవరికీ ఎలాంటి హానీ కలుగలేదు. భద్రతా బలగాలు చుట్టుముట్టిన ప్రాంతం నుంచి బయట పడటానికి 20 వ తేదీ రోజంతా ప్రయత్నించారు. కానీ.. వీలు కాలేదు. 20 వ తేదీ రాత్రి వేల మందితో కూడిన పోలీసు బలగాలు మమ్మల్ని సమీపం నుంచి చుట్టుముట్టాయి. 21 వ తేదీ ఉదయం చిట్టచివరి ఆపరేషన్ జరిగింది. ఒక వైపు అత్యాధునిక ఆయుధాలతో వేలాది మంది ఉన్నారు. వారికి ఆహారం, నీటి సదుపాయాన్ని హెలికాప్టర్లు ఉపయోగించి కల్పించారు. మరోవైపు దేశ సామాజిక, ఆర్థిక సమస్యలపై పోరాడుతున్న విప్లవకారులు 35 మంది మాత్రమే ఉన్నారు. అప్పటికే 60 గంటల నుంచి తినడానికి తిండి, తాగడానికి నీళ్లు కూడా లేక ఆకలితో ఉన్నారు. ఆ సమయంలో ఇరు పక్షాల మధ్య యుద్ధం మొదలైంది. మా సహచరులు బీఆర్ దాదా ను సురక్షిత ప్రదేశంలో ఉంచి.. బలగాలను ప్రతిఘటించారు. మొదటి రౌండ్ లో డీఆర్జీ కి చెందిన కోట్లు రామ్ చనిపోయాడు. ఆ తర్వాత కొంతసేపు ఎవరూ ముందుకు రావడానికి సాహసించలేదు. తర్వాత మళ్లీ కాల్పులు ప్రారంభమయ్యాయి. ప్రతిఘటనను చురుకుగా నడిపిస్తూ కమాండర్ చందన్ తొలి అమరుడయ్యాడు. చాలామంది సైనికులు గాయపడ్డారు. తమకు చెందిన ఒక బృందం ముందుకు సాగి వారి ముట్టడిని ఛేదించగలిగినా.. భారీ కాల్పుల నేపథ్యంలో మిగిలినవారు ఆ మార్గం నుంచీ తప్పించుకోలేక పోయారు. ముట్టడి ని ఛేదించిన తర్వాత, ఒక బృందం ప్రధాన బృందం నుండి విడిపోయింది. ప్రతి ఒక్కరూ తమ నాయకత్వాన్ని కాపాడే బాధ్యతను చాలా బాగా నిర్వర్తించారు, దాదా కు చిన్న దెబ్బ కూడా తగలనీయలేదు. కానీ.. అందరినీ చంపిన తర్వాత.. పోలీసులు బీఆర్ దాదా ను సజీవంగా పట్టుకొని కాల్చి చంపారు. మా సహచరులు 35 మందిలో 28 మంది అమరులయ్యారు. ఏడుగురు మాత్రమే సురక్షితంగా బయటపడ్డారు అని మావోయిస్టులు ఆ లేఖలో వివరించారు. ఈ ప్రాంతంలో మావోయిస్టుల నుంచి ఏకపక్ష కాల్పుల విరమణ ఉన్నదని ఆ లేఖలో తెలిపారు. శాంతి చర్చలకు అనువైన వాతావరణం కల్పించేందుకు బీఆర్ దాదా సూచన మేరకు 40 రోజులుగా ఇక్కడ ఎలాంటి సాయుధ చర్యలూ తీసుకోలేదని ప్రస్తావించారు. ఇలాంటి సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపూరితంగా ఇంత పెద్ద దాడిని నిర్వహించి, తమ నాయకత్వాన్ని హత్య చేశాయని ఆరోపించారు.

### ఇదీ బసవరాజ్ చివరి మాట...

ఏప్రిల్, మే నెలల్లో భారీ ఎన్‌కౌంటర్లు ఉంటాయని తాము ముందే ఊహించామని మావోయిస్టు పార్టీ లేఖ తెలిపింది. కానీ.. సురక్షిత ప్రాంతానికి వెళ్లేందుకు బీఆర్ దాదా సిద్ధంగా లేరని, తన భద్రత కంటే యువ నాయకత్వం భద్రత ముఖ్యమని చెప్పారని, తమ దగ్గరుండి తమకు మార్గదర్శనం చేశారని మావోయిస్టు లేఖ పేర్కొన్నది. అమరవీరుల ప్రేరణతో, విప్లవోద్యమం అనేక రెట్లు ఎక్కువ బలంతో ఉద్భవిస్తుందని తాను నమ్ముతున్నానని చెప్పారని తెలిపింది. నాయకత్వం బాధ్యతలను వదిలి పారిపోయిందని తమపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని మావోయిస్టుల ఖండించారు. నిజమైన విప్లవకారులు ఎప్పుడూ భయపడరని స్పష్టం చేసింది. అభివృద్ధి చెందిన బలమైన కార్యకర్తలు ఉన్నారని, అనుభవజ్ఞులతో కూడిన కేంద్ర కమిటీ ఉందని పేర్కొన్నది. వీటి ఆధారంగానే ఈ ప్రతికూల పరిస్థితి నుండి విప్లవాత్మక ఉద్యమాలు ఉద్భవిస్తాయని తెలిపింది. సాయుధ విప్లవకారులను భౌతికంగా నిర్మూలించడంలో కొంతవరకు విజయవంతం కావచ్చు, కానీ విప్లవాత్మక ఆలోచనలను తొలగించడం సాధ్యం కాదని పేర్కొన్నది. ఆపరేషన్ కగార్ పేరిట జరుగుతున్న ఈ ఊచకోత వెనుక ప్రభుత్వ అసలు ఉద్దేశాన్ని అర్థం చేసుకోవాలని దేశ ప్రజలకు మావోయిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది. పాకిస్తాన్‌తో చర్చలకు సిద్ధపడిన భారత ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలకు ఎందుకు సిద్ధపడటం లేదని ప్రశ్నించింది.

# కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కెసిఆర్ అన్నారు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్,మే26(ఆర్ఎన్ఎ): కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే అని చెప్పాను.. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా? అని ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి నుంచి కరెంటు ఉత్పత్తి కాలేదని చెప్తే కేసీఆర్ నుంచి సమాధానం లేదు.. మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం.. 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన.. 2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అని భట్టి అన్నారు. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్ కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఇక, 22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లలో గిరిజనుల గురించి ఏనాడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. సాగు చేసుకుంటుంటే ఆడవాళ్ళు అని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు.. మా ప్రభుత్వంలో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం అమలు చేస్తున్నాం.. అడవీని రక్షిస్తూనే.. అడవి బిడ్డల ఆత్మగౌరంగా బతికేందుకు ఏర్పాట్లు- చేస్తున్నాం.. గత ప్రభుత్వ హయంలో పెండింగ్ లో ఉంచిన రూ. 8వేల కోట్ల బకాయిలు తీర్చాం.. దెయ్యాలకు నాయకత్వం వహించిన వాళ్ళు దేవుడెలా అవుతారని అడిగారు. ప్రజలను వేధించే దెయ్యాలను తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.. ఈ రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం, ప్రజలకు పంచేస్తామన్నారు. ప్రజల పక్షమే, మా పాలన లక్ష్యం.. పాలమూరు జిల్లాలో కట్టిన ప్రతి ప్రాజెక్ట్ కాంగ్రెస్ కట్టిందే.. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.. ప్రాధాన్యతగా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తాం.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును నిత్యం పర్యవేక్షిస్తూ.. అవసరమైన చోట భూసేకరణకు నిధులు విడుదల చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం. రాష్ట్రంలో ఇళ్లులేని కుటు-ంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నామని భట్టి విక్రమార్క అన్నారు.

# అందాల పోటీలకు 200 కోట్లు

**సిద్దిపేట,(క్రైమ్ మిర్రర్):** అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. జనుము జిలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ- కోసం రూ.4 వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# రానున్నమూడ్రోజులు భారీ వర్షాలు

ఈ సంవత్సరం ముందుగానే వర్షాకాలం వచ్చింది. గత కొద్దిరోజుల నుంచి దేశ వ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతున్నాయి. ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక, తెలుగు రాష్ట్రాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. 27,28,29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజమాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని తెలిపింది. ఈ అల్పపీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజులు వర్షాలు పడతాయని వెల్లడించింది. అంతేకాదు.. ఈ నెల 27వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. 29వ తేదీలోగా అల్పపీడనం బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో మే చివరి వారంలో దక్షిణ భారత దేశంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంది. ఆంధ్రప్రదేశ్ మీద ఈ అల్పపీడన ప్రభావం పడనుంది. ఇక, మే 26, 27, 28, 29 తేదీల్లో ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావారణ శాఖ తెలిపింది. కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే మహా నగరం హైదరాబాద్‌లో సోమవారం భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, మణికొండ, మెహిదీపట్నం, టోలిచౌకీ, మాసబ్‌ట్యాంక్, నాంపల్లిలో వర్షం పడింది.వర్షం కారణంగా ఐటీ కారిడార్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

# చురుకుగా కదులుతున్న నైరుతి

## బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. ప్రస్తుతం రుతుపవనాలు లక్షద్వీప్, కేరళ రాష్ట్రంలో పూర్తిగా.. కర్ణాటక, తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో విస్తరించాయి. వచ్చే రెండ్రోజుల్లో మధ్య అరేబియన్ సముద్రంలోని కొన్ని ప్రాంతాలు, గోవా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉన్నదని వాతావరణశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. దక్షిణ కొంకణ్ తీరంలో రత్నగిరి, దాపోలి మధ్యలో వాయుగుండం తీరం దాటే అవకాశమున్నట్టు పేర్కొన్నది. ఈనెల 27న పశ్చిమ మధ్య, సమీప ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశమున్నట్టు వివరించింది. దీంతో రెండ్రోజులపాటు- రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అకక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30నుంచి 40 కిలోమీటర్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసినట్టు పేర్కొన్నది. సోమ, మంగళవారాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురవడంతోపాటు-, పలు ప్రాంతాల్లో పిడుగులు పడేఅవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మరోవైపు అరేబియా సముద్రంలోని వాయుగుండం, ఉత్తర బంగాళాఖాతం లో ఏర్పడే అల్పపీడనం ప్రభావంతో ఏపీలో మూడ్రోజులు భారీ వర్షాలతోపాటు-, సముద్ర తీరం వెంబడి గంటకు 40-50కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కాగా ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో అత్యధికంగా 12.52సెం.మీ వర్షపాతం నమోదైంది.




# కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

## ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళతాం

### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వల్లనే కులగణన సాకారం కాబోతుంది.. రాహుల్ గాంధీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపడం, తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు, ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యాం అని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ డిమాండ్, ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా కుల గణనకు నిర్ణయం తీసుకుంది.. అయితే, దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు కేంద్ర బడ్జెట్ లో రూ. 500 కోట్లు మోడీ ప్రభుత్వం కేటాయుంపులు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.కానీ, దేశంలో కుల గణన చేసేందుకు సుమారు 8 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా ఉందని మంత్రి పొన్నం తెలిపారు. పైగా, కుల గణన పూర్తికి నిర్దిష్ట కాలపరిమితి కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించలేదు.. అందుకనే, కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలన్నదే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నేతల అభిప్రాయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. అన్ని అంశాలపై చర్చించి, తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం అన్నారు. లక్షల సంఖ్యలో పెద్ద ఓబీసీ ర్యాలీని కూడా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# అమెరికాలో ప్రభాకర్ రావుకు చుక్కెదురు



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు-చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు అమెరికాలో చుక్కెదురైంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారైన ప్రభాకర్ రావు అమెరికాలో ఉంటున్న సంగతి తెలిసిందే. దీంతో అతన్ని ఇండియాకు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర సహకారం తీసుకున్న రాష్ట్ర పోలీసులు.. ప్రభాకర్ రావును రప్పించేందుకు ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు అమెరికా కోర్టును ఆశ్రయించాడు. రాజకీయ కక్షలో భాగంగా తనపై కేసులు పెట్టారని.. కాబట్టి, తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఇప్పటికే జూన్ 20లోగా కోర్టులో హాజరు కావాలంటూ ప్రభాకర్ రావుకు నోటీసులు జారీ చేసింది.

# ఒంటరి మహిళ దారుణ హత్య

సంగారెడ్డి, (క్రైమ్ మిర్రర్): సంగారెడ్డిలో దారుణ సంఘటన చోటు-చేసుకుంది. ఓ మహిళను దుండగులు దారుణంగా హత్య చేశారు. జిల్లాలోని న్యాల్‌కల్ మండలం రుక్మాపూర్‌లో నివసిస్తున్న రాణి(48) అనే ఒంటరి మహిళపై కొందరు దుండగులు దాడి చేశారు. ఆమెను సీసాతో పొడిచి చంపారు. అనంతరం ఆమె మీదున్న బంగారం, ఇంట్లోని నగదును తీసుకుని పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- తెలిపారు.

# ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

## అవకాశమిస్తే రాణిస్తామని నిరూపించారు

## సచివాలయంలో ట్రాన్స్‌జెండర్లతో మంత్రి సీతక్క భేటీ

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు- ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యారు. గత ఆరు నెలల క్రితం ప్రయోగాత్మకంగా 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. దేశంలో మొట్ట మొదటిసారిగా ట్రాఫిక్ అసిస్టెంట్గా ట్రాన్స్ జెండర్లను తీసుకుంది. కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు.. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారు.. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత



భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు.. ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లు-గా ట్రాన్స్ జెండర్లను నియమించాం.. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడించారు. ఇక, తెలంగాణ మోడల్ ను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు కూడా ఫాలో అవుతున్నాయని మంత్రి సీతక్క తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోంది.. ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమను తాము నిరూపించుకున్నారు.. పోలీస్ శాఖలోనే కాకుండా ఇతర శాఖలో కూడా ట్రాన్స్ జెండర్లను నియమించే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు.. ఎక్కడ ట్రాన్స్ జెండర్ల మీద వివక్షత లేకుండా అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పిస్తాము అన్నారు. ట్రాన్స్ జెండర్లందరికీ ట్రాఫిక్ అసిస్టెంట్లు ఆదర్శంగా నిలుస్తున్నారు.. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది గౌరవప్రద ఉద్యోగాలు చేసేందుకు ముందుకు రావాలి అని మంత్రి పిలుపునిచ్చారు. పోలీస్ డ్రెస్ లో ట్రాన్స్ జెండర్లను చూసి సామాన్యులు సెల్యూట్ చేస్తున్నారు.. ఒకప్పుడు అవమానాలు ఎదుర్కొన్న ట్రాన్స్ జెండర్లు ఇప్పుడు అపూర్వ గౌరవాన్ని అందుకుంటున్నారు అని చెప్పుకొచ్చారు. సీఎం ఇచ్చే అవకాశాలను ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు.

# 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానం

**వీలైనంత త్వరగా ఆధార్ -ఈ సంతకం అమలు... మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): అవినీతిరహితంగా,పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్న నేపథ్యంలో ఆధార్ - ఈ సంతకం కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఆధార్-ఈ సంతకం వల్ల 10 నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో స్టాంప్స్,రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్‌తో కలిసి స్లాట్ బుకింగ్ విధానం, పని భారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై మంత్రిగారు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌తోపాటు- రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా ఎస్ ఆర్ వోలను నియమించారు. అవినీతికి దూరంగా ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచేవిధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలన్నారు.

# తెలుగు వర్సిటీ కోర్సులకు అడ్మిషన్లు

## నోటిఫికేషన్ విడుదల చేసిన వర్సిటీ

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): సురవరరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ- 2025 సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్స్ నోటిఫికేషన్ విడుదలైంది. వివిధ రెగ్యులర్ కోర్సుల వివరాలతో ఎంట్రెన్స్ నోటిఫికేషన్ ను సోమవారం రిలీజ్ చేశారు. హైదరాబాద్, వరంగల్ ప్రాంగణాల్లో శిల్పం - చిత్రలేఖనం, డిజైన్, సంగీతం, రంగస్థలం , శాస్త్రీయ నృత్యం (కూచిపూడి, ఆంధ్రనాట్యం), జానపదం, తెలుగు, చరిత్ర-పర్యాటకం, భాషాశాస్త్రం, జ్యోతిష్యం, యోగా కోర్సులకు ప్రవేశ ప్రకటన జారీ చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు సాధారణ రుసుముతో జూన్ 24 వరకు ఆన్ లైన్ లో అ÷-లపై చేసుకోవచ్చు. ఒక వేళ గడువులోపు పూర్తి చేయని వారు ఆసల్య రుసుముతో జూన్ 30 వరకు అ÷-లపై చేసుకోవచ్చునని అధికారులు సూచించారు. తెలుగు యూనివర్సిటీ అందిస్తున్న వివిధ కోర్సుల్లో ప్రవేశం పొందాలంటే అభ్యర్థులు ఏదేని డిగ్రీ, ఎంఏ, పి.జి.డిఎ÷-లొమా, డిప్లొమా, సర్టిఫికేట్ ప్రోగ్రాం కోర్సుల అర్హత కలిగి ఉండాలి. పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చారు.

# కాళేశ్వరంలో ముగింపునకు పుష్కరాలు

## చివరిరోజు భారీగా తరలివచ్చిన భక్తులు



కాళేశ్వరం, (క్రైమ్ మిర్రర్): కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. సోమవారంతో పుష్కరాలు ముగియనున్నాయి. దీంతో చివరి రోజైన సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. పవిత్ర త్రివేణి సంగమంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుంటున్నారు. ముగింపు వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నారు. తెలంగాణలో సరస్వతి నది పుష్కరాలు మే 15న ప్రారంభమైన సంగతి తెలిసిందే. కాళేశ్వరంలో ఆధ్యాత్మికతతో శోభిల్లిన సరస్వతి పుష్కరాలు నేటితో ముగియనున్నాయి. త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం వేలాదిమంది భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చారు. భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి నదిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలువురు దంపతులు కలిసి త్రిగుణాత్మక నదుల సాన్నిధ్యంలో స్నానం చేసి పుణ్యఫలాన్ని అందుకుంటు-న్నారు. తీరం వెంట సైకత లింగాలను ఏర్పాటు- చేసి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అలాగే, పితృదేవతలకు శ్రాద్ధకర్మలతో తీరాన్ని పరిపూర్ణంగా అలాగే పుష్కరాల ముగింపు సందర్భంగా పూజారులు చండీ హోమాన్ని నిర్వహించనున్నారు.

# చంద్రబాబు చేతిలో రేవంత్ రెడ్డి ఒక కీలుబొమ్మ: జగదీశ్ రెడ్డి

**చంద్రబాబు, మోదీ కనుసన్నల్లో రేవంత్ పాలన కొనసాగుతోందన్న జగదీశ్ రెడ్డి**

**తెలంగాణలో దోపిడీ రాజ్యమేలుతోందని ఆరోపణ**

**రాష్ట్ర నదీ జలాలను ఏపీకి దోచిపెడుతున్నారని మండిపాటు**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చంద్రబాబు చేతిలో కీలుబొమ్మగా మారారని, ప్రధాని మోదీ ఆడించినట్లు ఆడుతున్నారని జగదీశ్ రెడ్డి ఎద్దేవా చేశారు. “కేసుల భయంతో రేవంత్ రెడ్డి మోదీ కాళ్లు మొక్కుతుంటే, మంత్రులు కమీషన్ల కోసం చంద్రబాబుతో పైరవీలు చేసుకుంటున్నారు” అని ఆయన ఆరోపించారు. రాష్ట్ర నదీ జలాలను ఆంధ్రప్రదేశ్‌కు దోచిపెట్టే కుట్ర జరుగుతోందని, కృష్ణా నది ఇప్పటికే దోపిడీకి గురైందని, బనకచర్ల ద్వారా గోదావరి జలాలను తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర వీడటం లేదని విమర్శించారు. బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణ నీటిని దోచుకుంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు. కళ్లెదుటే అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని, కేసీఆర్ నాయకత్వంలో మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. పాలన చేతకాకపోతే క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరాక దొంగలు పడ్డారని, ఎవరికి దొరికింది వారు దోచుకుంటున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు జగదీశ్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు అందరూ దోపిడీలో భాగస్వాములేనని ఆయన విమర్శించారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండలం ఏపూర్ గ్రామంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి, అక్కడ తడిసి మొలకెత్తిన వడ్లను పరిశీలించారు. అరవై రోజులు గడిచినా ప్రభుత్వం వడ్లు కొనకపోవడం దారుణమని, రైతుల కష్టాలు పాలకులకు పట్టడం లేదని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ, “దుక్కి దున్నాల్సిన సమయంలో రైతులు ధాన్యం కుప్పల వద్ద కాపలా కాయాల్సిన దుస్థితి నెలకొంది. కాంటాలైన ధాన్యాన్ని కూడా మిల్లుల్లో బేరాలాడి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

## ఎడిటోరియల్



# రాజీలేని పోరాట యోధుడు

తెలంగాణ ప్రాంతం దశాబ్దాల కాలం నుండి ఉద్యమాలకు ఆలవాలం. నిరంకుశ వాదంపై అలుపెరుగని పోరాటం చేసిన కార్యస్థలం. నిజాం రాచరిక పాలన సాగుతున్న ఆ రోజుల్లో ప్రజలు బానిసలుగా బతికేవారు. నరకం చూసేవారు. ఖాసీం రజ్వీ అనుచరుల అకృత్యాలకు అడ్డూ అదుపూ లేకుండా ప్రజల ధన, మాన ప్రాణాలకు రక్షణ కరువైన దుస్థితి. తెలంగాణ పల్లెల్లో ఒకవైపు భూస్వాములు, రజాకార్ల అకృత్యాలపై సాయుధ దళాలు దాడులకు దిగుతుంటే.. మరోవైపు సింగరేణి బొగ్గు గనుల్లో నెలకొన్న దుర్భర పరిస్థితులు కార్మికుల్లో చైతన్యాన్ని కలిగించాయి. ఈ ప్రాంతంలోని దేవులపల్లి శేషగిరిరావు అనే వ్యక్తి ఇల్లందు, కొత్తగూడెం కేంద్రాలుగా బొగ్గు గని కార్మికుల్లో పోరాట చైతన్యాన్ని నింపారు. నిజాం కాలంలోనే కార్మికులను రహస్యంగా సంఘటిత పరిచి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ను స్థాపించారు. భూస్వాములు, పోలీసుల దాడులను తిప్పికొట్టేందుకు శేషగిరిరావు సాయుధ దళానికి నాయకత్వం వహించారు. సాయుధ దళంతో భద్రాచలం ఏరియాలోని నెల్లిపాక అడవుల మీదుగా మణుగూరు వెళ్తున్న క్రమంలో జరిగిన ఎదురుకాల్పుల్లో శేషగిరి దళం నామ రూపాలు లేకుండా పోయింది. ఉద్యమ కారుడు శేషగిరిరావు కాల్చి చంప బడినపుడు శేషగిరి రావు పేరులోని గిరిని తన పేరు ముందుంచుకుని నల్లమల ప్రసాద్, నల్లమల గిరిప్రసాద్‌గా మారి గిరి దళాన్ని మ్మందుకు నడిపాడు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం పల్లెలకు పరిమితం కాలేదు. బొగ్గు గనుల్లో దుర్భర జీవితాలు అనుభవిస్తున్న కార్మికులు కూడా ఉద్యమంలో పాల్గొన్నారు. ముఖ్యంగా నిజాంకు ముఖ్య అనుచరుడిగా ఉన్న ఖాసీం రజ్వి అనుచరుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మడిమ తిప్పని పోరాటాలు కొనసాగించారు. గార్ల, బయ్యారం, ఇల్లందు ప్రాంతాల్లో నిజాంకు వ్యతిరేకంగా ఉద్యమాలు జరిగాయి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఈ ప్రాంతం మధిర నియోజకవర్గం పరిధిలోకి వచ్చేది. అప్పట్లో మధిర వరంగల్ జిల్లాలో భాగస్వామ్యంగా ఉండేది. మధిర నియోజకవర్గం లోని ప్రతి ఊరు ఆనాటి నిజాం కు వ్యతిరేకంగా పోరాడింది. ప్రధానంగా ఆంధ్ర ప్రాంతంలో బ్రిటిష్ ప్రభుత్వం ఉండడంతో అక్కడి పోరాట ప్రభావం మధిరపై కనిపించేది. ఫలితంగా కమ్యూనిస్టులు ఇక్కడ ఆంధ్ర మహాసభ పేరుతో పెద్ద ఎత్తున ఉద్యమాలు నడిపారు. మధిర లోని అల్లినగరంలో ప్రారంభమైన ఉద్యమం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది అని చరిత్రకారుల భావన.కమ్యూనిస్టు పార్టీ నేతలు నల్లమల గిరిప్రసాద్, బొమ్మకంటి సూర్యనారాయణ, మల్లు స్వరాజ్యం ఆధ్వర్యంలో ఆనాడు క్యాంపులు నిర్వహించారు. అలా ఆనాటి ప్రజా ఉద్యమాలతో విడదీయ జాలని సంబంధం, అనుబంధం కలిగి ఉన్నాడు నల్లమల గిరి ప్రసాద్. ఖమ్మం శాసనసభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా, స్వాతంత్ర్య సమరయోధుల స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ గా, విశాలాంధ్ర విజ్ఞాన సమితి అధ్యక్షుడిగా, భారత కమ్యూనిస్టు పార్టీ అఖిల భారత డిప్యూటీ జనరల్ సెక్రటరీగా, తెలంగాణ సాయుధ పోరాట యోధునిగా పేరెన్నిక గన్న భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం మచ్చలేని మహా నాయకుడు నల్లమల గిరిప్రసాద్. ఖమ్మం జిల్లా, మధిర మండలం, తొండల గోపవరం గ్రామంలో ఏప్రిల్ 6, 1931లో నల్లమల ప్రసాద్ జన్మించాడు. మద్రాస్ కళాశాలలో చదివే సమయంలో ఆంధ్రా మహాసభ కార్యకలాపాల పట్ల ఆకర్శితులయ్యాడు. 1947లో చదువుకు స్వస్తిచెప్పి ఆంధ్రా మహాసభలో, తర్వాత కమ్యూనిస్టుపార్టీలో చేరాడు. నిజాం రాక్షస రజాకారుల మూకలు గ్రామాలపై పడి బీభత్సకాండ జరుపుతుండగా ప్రజలు తిరబడి సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో తుపాకి చేతబట్టి సాయుధుడయ్యాడు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకుడు శేషగిరిరావును కాల్చి చంప బడినపుడు "శేషగిరి రావు" పేరులోని "గిరి"ని తన పేరు ముందుంచుకుని నల్లమల ప్రసాద్, నల్లమల గిరిప్రసాద్‌గా మారి గిరి దళాన్ని నడిపాడు. సాయుధ పోరాటం అనంతరం ఐదు సంవత్సరాల అజ్ఞాత జీవితం గడిపాడు. 1953లో అప్పటి ప్రభుత్వం గిరిప్రసాద్‌పై అనేక కేసులు నమోదుచేసి జైలుకు పంపగా, ఆ కేసులలో ఏదీ రుజువు కాలేదు. గిరి ప్రసాద్ 1953లో ఉద్యమ కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా ఎన్నికై 11 సంవత్సరాల పాటు కొన సాగాడు. 1962లో ఖమ్మం నుండి శాసన సభ్యునిగా ఎన్నికయ్యాడు. కమ్యూనిస్టు పార్టీ చీలిక సమయంలో సిపిఐ బలమైన రాజకీయ శక్తిగా ఎదిగేందుకు విశేష కృషి చేశాడు. 1978లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై 1991 వరకు పని చేశాడు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి అధ్యక్షునిగా, 1992నుంచి రాజ్యసభ సభ్యుడుగా పనిచేశాడు. 1992లో సి.పి.ఐ. జాతీయ కార్యదర్శిగా, 1996లో ఉప ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. స్వాతంత్ర్య సమరయోధుల స్క్రీనింగ్‌కమిటీ చైర్మన్‌గా పనిచేశాడు. కమ్యూనిస్టు సిద్ధాంతాలకు జీవితాంతం కట్టుబడిన నల్లమల గిరిప్రసాద్ 1997, మే 24 న ఈ లోకాన్ని వదిలి వెళ్ళాడు.

# దుబారా పథకాలను సమీక్షించాలి !

**ఈ మధ్య తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు ఆదాయం పెంచడమెలా అన్న దానిపై అధికారులతో వరుస సమీక్షలు చేశారు. ఆదాయాలు తెచ్చిపెట్టే శాఖల్లో అలసత్వం లేకుండా చూడాలని, అవసరమైతే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఉపయోగించాలని సూచించారు. ఉన్న ఆదాయాలను ఎకాకెకిన డబుల్ కావాలని కోరుకుంటున్నారు.**

ఎందుకంటే వీరు ఓటు బ్యాంక్ కోసం అమలు చేస్తున్న పథకాలకు నిధులు కావాలి. చేసిన అప్పులకు వడ్డీలు కట్టాలి. ప్రస్తుతం ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న టాస్క్ ఇదే..రోడ్లు వేయడం, ఆస్పత్రులు కట్టడం, విద్యారంగానికి కేటాయింపులు పెంచడం,ఉద్యోగ ఖాళీలను పూర్తిగా భర్తీ చేయడం వంటివన్నీ తదుపరి ప్రాధాన్యంలో ఉన్నాయి. అప్పులకు వడ్డీలు కట్టడం, జీతాలు, పెన్షన్లు ఇవ్వడంతోనే ప్రభుత్వాల పనితీరు సరిపోతోంది. కొత్త పథకాలు. ఆలోచనలు లేకుండా పోతున్నాయి. దీనికంతటికీ గుదిబండ పథకాలు,పెన్షన్లే ప్రధాన కారణమని చెప్పుకోవాలి. అయితే ఆదాయం పెరగాలని చూస్తున్న ముఖ్యమంత్రులు ఖర్చులను తగ్గించుకోవడం, దుబారాలు తగ్గించడం, గుదిబండ పథకాలను పక్కన పెట్టడంపై ఆలోచన చేయడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం అందచేస్తున్న కిలో రూపాయి బియ్యం పథకం గుదిబండగా మారింది. ఇటీవల ఇంటింటికి బియ్యం సరఫరా పేరుతో జరిగిన దోపిడీకి ఎపి ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. ఇచ్చే రూపాయి బియ్యం కూడా వాహనాల ద్వారా ఇంటింటికి పంపిణీకి గత జగన్ ప్రభుత్వం చేపట్టగా దానిని ఇటీవల కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. గుడ్డిలో మెల్ల అన్నచందంగా ఇది కొంత ఆదా అయినట్లే భావించాలి. అలాగే దీనివల్ల లబ్దిపొందుతున్న వారిలో ఎంతమంది అర్హులో గుర్తించడం లేదు. గుడ్డిగా బియ్యం సరఫరా చేస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కనీసం సగం కార్డుదారులు అనర్హులని ఏ గ్రామం వెళ్లినా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారిని ఏరివేస్తే సగం భారం తప్పుతుంది. కానీ ఓట్లతో ఇమిడివున్న పథకం కావడంతో పాలకులు దీనిజోలికి పోవడం లేదు. పేదలకు పట్టెడన్నంపెట్టాల్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆరామారావు 1983 ఉగాది రోజు ప్రారంభంచారు. పేదలకు అన్నం పెట్టాలన్న ఆలోచనతో ఉమ్మడి ఎపిలో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారు. దాదాపు 42 ఏళ్ల కిందటి మాట. కానీ ఇప్పుడు అదే బియ్యం ధర 40 నుంచి 50కిచేరింది. కానీ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కిలో రూపాయకే బియ్యం ఇస్తున్నారు. ఈ బియ్యాన్ని అమ్ముకోవడం, వ్యాపారం చేసుకోవడం అన్నది జరుగుతోంది. చాలామంది హోటళ్లకు అమ్ముకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై దాదాపు 26రూపాయలకు పైగానే సబ్సిడీ ఇస్తోంది. ఇలా ఖర్చుతో కూడుకున్న పథకం అమలు చేయడం ఎంతవరకు న్యాయం. ప్రజల డబ్బును దుబారా చేస్తున్న ఈ పథకం విధానాన్ని సమీక్షించాలి. ఆదాయ పథకాలపై కాకుండా దుబారా పథకాలపైనా సమీక్షిస్తే నిజాయితీ తెలుస్తుంది. పక్కదారి పడుతున్న పథకంపై కన్నేయాల్సిందే. నిరుపేదలకు ఉచిత పథకాలపై సమీక్షించ కుంటే తెలుగు రాష్ట్రాల్లో ఆర్థికమాంద్యం కూడా తీవ్ర ప్రభావం చూపగలదు. ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృధా పథకాలతో దుబారా చేస్తున్న పథకాలకు చరమగీతం పలకాలి. ప్రజల డబ్బులకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు తమకు అనుగుణంగా, ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను కొనసాగించడం సరికాదు. నిరుపేదల కడుపు నింపడానికి పంపిణీ చేయాల్సిన రాయితీ బియ్యం యథేచ్ఛగా నల్ల బజారుకు తరలి అక్రమార్కుల జేబులు నింపుతోంది. సిబ్బంది కొరత, కొరవడిన తనిఖీలకు ప్రజల అమాయకత్వం జత కలవడంతో ప్రజా పంపిణీ వ్యవస్థ గాడి తప్పింది. బియ్యం అక్రమ రవాణా చేయడం నిత్యకృత్యంగా మారినా అరికట్టాల్సిన అధికారులు చేష్టలుడిగి ప్రేక్షక పాత్రకు పరిమితమవు తున్నారు. ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేస్తే కనీసం ఓ వేయికోట్లు నెలకు ఆదా అవుతాయని ప్రజలు కూడా అంటున్నారు. కొందరు డీలర్లు కార్డులను తమ వద్దే ఉంచుకొని బియ్యాన్ని స్వాహా చేస్తూ రాష్ట్రాలను దాటిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అమాయక ప్రజలు చేసేది లేక ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆనాటి ముఖ్యంత్రి ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలకు బియ్యం అందచేయాలన్న లక్ష్యంతో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని అమలు చేశారు.



ఆనాడది సంచలన నిర్ణయంగా నిలిచింది. ఆ తరవాత చంద్రబాబు సిఎం అయ్యాక దానిని ఐదు రూపాయలకు పెంచారు. దీంతో కొంత దుబారా తగ్గిందనే చెప్పాలి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ కిలో రెండు రూపాయలకు చేశారు. ఇలా చేయడం వల్ల కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలు దాగి ఉన్నాయి. దీనిని కిరణ్ కుమార్ రెడ్డి సర్కార్ కిలో రూపాయికే మార్చడం ద్వారా దుబారాకు తెరలేపారు. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం వల్ల ఏదో ఘనకార్యం చేశామని గొప్పగా ప్రకటించుకున్నారు. తెలంగాణలో మరో అడుగు ముందుకేసి ఇప్పుడు సన్నబియ్యం సరఫరా చేసి గొప్పలు చెప్పుకుంటున్నారు. పేదవారి ఇంట్లో సన్నబియ్యంతో భోజనం చేశామని మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పలు చెబుతున్నారు. రూపాయికి కొర కూడా లభించని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాన్నికొనసాగించడం ఆర్థిక భారం తప్ప మరోటి కాదు. చంద్రబాబు మరో అడుగు ముందుకు వేసి దీనిని కూడా నగదు బదిలీగా మార్చాలని చూస్తున్నారు. అంటే నేరుగా డబ్బులు పందేరం చేయడమన్న మాట. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. ఓట్ల కోసం ఎంతకైనా తెగిస్తారనడానికి ఈ ఒక్క పథకం చాలు. ఆర్థిక మందగమనం నేపథ్యంలో అనేక పథకాలను సమీక్షించాల్సి ఉంది. ఆదాయాలు తెచ్చే శాఖలపై కాదు..ఆదాయాలు పోతున్న శాఖలపైనా సమీక్షించాలి. కిలో బియ్యం పథకంతో పాటు, పేదలకు ఇస్తున్న పెన్షన్లు తదితర పథకాలను కూడా సమీక్షించాలి. ఖచ్చితంగా నిరుపేదలకే పథకాలు అమలయ్యేలా చూడాలి.

(ఆధ్యాత్మిక చింతన)

## కర్తవ్య బోధన !



భగవద్గీత పారాయణం ప్రతి ఒక్కరికీ నిత్యకృత్యం కావాలి. శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి కర్తవ్య నిర్వహణ ఎట్లా చేయాలో తెలియక తపన చెందే హృదయానికి ఉపశమనంగా అనుగ్రహించినటువంటి మహోపదేశం భగవద్గీత. అర్జునుడికే కాదు, కర్తవ్య నిర్వహణలో ఎదురయ్యే సమస్యలకి సందిగ్ధతకి సమాధానంగా భగవద్గీత ఈ నాటికీ ప్రమాణంగా నిలుస్తుంది, ఏ నాటికీ ప్రమాణంగా నిలుస్తుంది. ఏ పని ఎట్లా చేయాలి, ఎంత వరకు చేయాలి అనే సంశయం కలిగిన వ్యక్తికి ఒక శ్రేయ సాధనంగా భగవద్గీత ఉపయోగపడుతుంది. నాకు కర్తవ్యం ఏమిటో తెలియట్లేదు కానీ, 'ఏ శ్రేయస్యం నిశ్చితం భూహితన్మే' నేను శ్రేయస్సుని కోరుకుంటున్నాను, నాకేది శ్రేయస్సో అది చెప్పు అని అర్జునుడు

అడిగినది. శ్రేయస్సుని పొందాలి అనుకున్నవాడికే ఏమైనా చెప్పడం అవసరం, ఆ శ్రేయస్సు కోరే వ్యక్తి ఏ స్థాయిలో ఉన్నా అందరికి అందేలా శ్రీకృష్ణ భగవానుడు అందించిన ఉపదేశమే భగవద్గీత. అది వ్యక్తి గతంగా చిన్న స్థాయిలో కావచ్చు, యువ స్థాయిలో కావచ్చు, ఒక గృహస్తుగా జీవించే వ్యక్తి స్థాయిలో కావచ్చు, లేక వ్యాపారమో, వాణిజ్యమో, ఔద్యోగికమో ఏదో రకమైన శ్రేయస్సుని పొందాలి, అది అత్మోజ్జీవ నకరమై ఉండాలి అనే వ్యక్తికి భగవంతుడు చేసిన అతి శక్తి వంతమైన ఉపదేశమే శ్రీమద్భగవద్గీత.మనకూ సంశయాలు తీరుతాయి, చేయాల్సిన కర్తవ్యం గుర్తితాం. చేసే తెలివి కలుగుతుంది. జీవితాన్ని సుఖమయం చేసుకుంటాం. ఉపద్రవాలు వస్తూనే ఉంటాయి, అవి ఉపశమించాలి, అపన్నులైన వ్యక్తులను ఆదుకొనే హృదయ సౌకుమార్యం ఏర్పడాలి. మనం చెదరకుండా ఉండేందుకు మనో ధైర్యం ఏర్పడాలి. ఇవన్నీ కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిద్దాం.

# సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

### పారిశుధ్య నిర్వహణ ప్రథమ కర్తవ్యం

### ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యం

వచ్చేది వర్షాకాలం. వర్షాకాలంఓనే సీజనల్ వ్యాధులు ఇబ్బంది పెడుతాయి. ఏటా ఇలాంటి సమ్యలు చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలో ఇప్పటి నుంచే సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలి. వర్షాకాల వ్యాధులపై చైతన్యం చేయాల్సి ఉంది. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. కరోనా మరోమారు భయపెడుతోంది. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతలకు అలవాటు పడాలి. ఇది కొనసాగితే విషజ్వరాలు లేదా, అంటువ్యాధులు ప్రబలవని వైద్యనిపుణులు అంటున్నారు. ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్థాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి. అయితే కరోనా పరిస్తితి కారణంగా ఇప్పుడు ప్రజలకు గుణపాఠం వచ్చిందనే చెప్పాలి. అయితే ఇది ఎంతకాలం అన్నది కూడా చూడాలి. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం మరో రకంగా కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవు తుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో

పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి. ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు.

# శ్మశానవాటికల్లో కనీస సౌకర్యాలు కరువు

## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్



గండిపేట్(క్రైం మిర్రర్): మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పద్మశాలిపురంలోని శ్మశానవాటికలో మౌలిక వసతులు లేక అంత్యక్రియలకు వచ్చే ప్రజలు ఇబ్బందులుపడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ అన్నారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఉపకమీషనర్ రవికుమార్‌ను కలిసి పద్మశాలిపురంలో శ్మశనావటికలో మౌలిక వసతులు కల్పించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రతి రోజు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో పెద్ద ఎత్తున పర్యటిస్తున్నామన్నారు. ఇందులో ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకోని వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పద్మశాలిపురంలో దాదాపు 40 వేల మంది వరకు జనాభా ఉంటుందన్నారు. ఇందులో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సరైన ప్రహరీ గోడ లేకపోవడంతో ఇందులో వేసిన బోర్‌కి సంబంధించిన స్టాటర్, కరెంటు వైర్లు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారన్నారు. రాత్రి సమయంలో లోపలికి వచ్చి ఎత్తుకెళ్తున్నారన్నారు. ఎన్నిసార్లు మరమ్మత్తులు చేసిన ఇదేతంతు నడుస్తుందన్నారు. బాత్‌రూమ్‌లు సైతం నిరుపయోగంగా మారుతున్నాయన్నారు. వాటి నిర్వహణ పట్టించుకునే వారు లేకపోవడంతో అసాంఘిక శక్తులకు అడ్డాగామారుతుందన్నారు. ప్రహారీ గోడను పూర్తిస్థాయిలో అభివద్ధి చేయడంతో పాటు శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలను త్వరగా కల్పించాలన్నారు. దీని నిర్వహణ మహిళా సంఘాలకు గానీ కుల సంఘాలకు గానీ బాధ్యతలు అప్పగించి ప్రజలు ఉపయోగించుకునేలా ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అలాగే బస్తీలలో చాలా వరకు రోడ్లు గోతులమయంగా మారాయన్నారు. దీని కారణంగా ప్రయాణికులు, పాదాచారులు ప్రమాదాలబారినపడు తున్నారన్నారు. వీటిని మరమ్మత్తులు చేయించా లన్నారు. ప్రభుత్వ పాఠశాల చుట్టు పరిసరాలు మొత్తం అపరిశుభ్రంగా ఉన్నాయని చదువుకునే పిల్లలకు వ్యాధులు సోకకుండా పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తు చెత్తచెదారాలను తొలగించాలని విన్నవించామన్నారు. ప్రజలకు ఉపయోగకంగా ఉన్న రోడ్డు మధ్యలో రైల్వే అధికారులు ప్రహారీ గోడను ఏర్పాటు చేయడం వల్ల కాలనీల వాసులు ఇబ్బందులుపడుతున్నారన్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా శివరాంపల్లి, బాబుల్‌రెడ్డినగర్, మోహన్‌రెడ్డినగర్, వడ్డెర బస్తీ, సాయిబాబానగర్, ప్రగతి కాలనీ, కాటేదాన్ పరిశ్రామికవాడ ప్రజలు ఈ దారినే ఉపయోగిస్తుంటారన్నారు. ఈ దారిలో ప్రహారీ గోడను ఏర్పాటు చేయడంతో ప్రజలు ఆసుపత్రులకు వెళ్లాలన్న, పాఠశాలలకు వెళ్లాలన్నా 5%-%6 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుందని 108 వాహనాలు కూడా రోగులను సరైన సమయంలో ఆసుపత్రికి చేర్చలేకపోతున్నాయన్నారు. ఈ సమస్యపై ఉపకమీషనర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో నోముల రాము యాదవ్, యూత్ అధ్యక్షులు అక్కెం రాఘవేందర్‌యాదవ్, రాజేష్‌యాదవ్, ఎడ్లకాడి సూర్యం, ఎస్.అశోక్‌కుమార్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మత ప్రచారాలపై చర్యలు తీసుకోవాలి- తహసీల్దార్ కి పిర్యాదు..



మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):- ఇతర ప్రాంతాల నుండి వచ్చి రెంటుకు ఉంటున్నామని చెబుతూ, ఎలాంటి అనుమతులు లేకుండా గత మూడు నెలలుగా మత ప్రచారం చేస్తున్న చర్చి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని, ఎరుగండ్లపల్లి గ్రామస్థులు మర్రిగూడ తహసీల్దార్ కి పిర్యాదు చేశారు.. ఎరుగండ్లపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాల క్రితమే చర్చిని నిర్మించుకున్నారని, కానీ ఇతర ప్రాంతం నుంచి ఇద్దరు భార్యభర్తలు కలిసి ఉద్దేశపూర్వకంగానే మతమార్పిడి చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.. గత 15 రోజుల క్రితమే మతమార్పిడిలను ప్రోత్సహించరాదని, కొంతమంది యువకులు వారికి చెప్పినప్పటికి, అవేమి పట్టించుకోకుండా పెడచెవిన పెట్టి, మత మార్పిడికి పాల్పడుతున్నారని పిర్యాదులో పేర్కొన్నారు.. సదరు వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఎలాంటి అనుమతులు లేకుండా చర్చిని నిర్వహిస్తున్నటువంటి, దంపతులపైన, వారికి సహకరిస్తున్న వారిపైన, తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు పిర్యాదు చేశారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ కి, ఆర్డిఓకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో హనుమాన్ శక్తి జాగరణ మండల అధ్యక్షులు జమ్ముల వెంకటేష్, బిజెపి మండల బిజెపి మండల అధ్యక్షులు రాజేంద్ర నాయక్, కుమారస్వామి, రాష్ట్ర బిజెపి నాయకులు పంగ యాదయ్య, బిజెపి మండల కార్యదర్శి శోభన్ బాబు, బిజెపి జిల్లా నాయకులు యాస అశోక్ రెడ్డి, కేసరి రవీందర్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ వెంకటేష్, రాచకొండ ప్రదీప్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శేఖర్, హనుమాన్ శక్తి జాగరణ ప్రధాన కార్యదర్శి గ్యార రామలింగం, ఆవంచల దామోదర్, శ్రీరామ్ గౌడ్, ఉపాధ్యక్షులు సిలువేరు వెంకటేశ్, వట్టికోట జగన్, రజక ఇతర హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు..



# ఆర్డీవో ,ఎంఆర్ఓ ,లకు ఎస్సీ కాలనీవాసుల వినతిపత్రం

కోదాడ మే 26 ( క్రైమ్ మిర్రర్): కోదాడ: మున్సిపల్ పరిధిలోని స్థానిక తమ్మర బండ పాలెం ఎస్సీ కాలనీవాసులు సోమవారం కోదాడ ఆర్డిఓ ఎమ్మార్వోలకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఎస్సీ కాలనీవాసులు మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం నాటి ప్రభుత్వం తమ్మర గ్రామదళితుల కోసం రెవిన్యూ సర్వేనెంబర్ 446/అ2/3 లో 9 ఎకరాల 24 గంటల భూమిని ఇళ్ల స్థలాలకు ఇళ్లు నిర్మించేందుకు కొనుగోలు చేసిందని తెలిపారు అట్టి భూమిలో ఏడెకరాల చిల్లర భూమిలో ఇళ్లను నిర్మించి ఇళ్ల ప్లాట్లు ఇవ్వటం జరిగిందని దానిలో కొంత భూమి మిగలడంతో నాటి నుండి నేటి వరకు ఎస్సీ కాలనీ వాసులు పెంటదిబ్బలకు బహిర్ భూమికి గత 20 సంవత్సరాల నుండి వాడుకుంటున్నారని కాల క్రమంలో ప్రస్తుతం భూములకు ధరలు రావడంతో కనగాల కొండయ్య వారసులు వెంకటేశ్వరరావు కుమారులు కనగాల కొండయ్య, కనగాల పూర్ణయ్య అట్టి భూమిపై కన్ను వేసి కబ్జా చేసేందుకు ఆలోచనతో గ్రామములోని వ్యక్తులను భూమి పైకి వచ్చి ఎస్సీ కాలనీ వాసులపై దౌర్జన్యం చేసి ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేశారని తెలిపారు అట్టి భూమిని కాలనీవాసులకి తగ్గాలని సోమవారం పెద్ద ఎత్తున పురుషులు మహిళలు కాలనీవాసులు ఆర్డిఓ ఎమ్మార్వో కార్యాలయాలకు వెళ్లి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు దీనిపై అధికారులు స్పందించి తప్పకుండా ఎస్సీ కాలనీ వాసులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో చిన్నం జాన్ బాబు, సిద్దెల ప్రసాదు, వంగూరి వెంకటరత్నం గుండె రాజేష్, వంగూరి వెంకటి ,మంగళంపల్లి వెంకటేశ్వర్లు ,వంగూరు గోపి, చిన్నం వెంకటేష్ ,కురుమూర్తి శ్రీను, చిన్నం రవి, సిద్దెల కార్తీక్, మహిళలు సునీత ,నాగలక్ష్మి ,సునిత, చిట్టెమ్మ మార్తమ్మ మరియమ్మ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలన

నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్): ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో భాగంగా, జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో, జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ నేరుగా మాట్లాడి, తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లలో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని వారిని ఆదేశించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి, వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారులకు భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ, శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు.





# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

గండిపేట్(క్రైం మిర్రర్): రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోకాపేట్ టోల్‌ప్లాజా సమీపంలోని ఓఆర్‌ఆర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డుపై గుర్తు తెలియని వాహనం వేగంగా, నిర్లక్ష్యంగా నడిపిన కారణంగా ఒక గుర్తు తెలియని వ్యక్తి ఘోర రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడన్నారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారన్నారు. సంఘటన స్థలానికి చేరుకోని పరిశీలించగా అర్ధరాత్రి 2.20 గంటల సమయంలో కోకాపేట్ ఓఆర్‌ఆర్ ఎగ్జిట్%-%1 నుంచి సుమారు 400 మీటర్ల దూరంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉందన్నారు. అతడి వయస్సు 25%-%30 సంవత్సరాలు ఉంటుందని తలకు, శరీరానికి తీవ్రగాయాలు కావడంతో మృతి చెందాడన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చరీకి తరలించామన్నారు. మృతుడి సంబంధితులు ఎవరైనా ఉంటే నార్సింగి పోలీస్‌స్టేషన్ 9490617189, 8712663115లలో సంప్రదించాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కన్‌స్టక్షన్‌ను కూల్చివేసిన టౌన్‌ప్లానింగ్ అధికారులు



గండిపేట్(క్రైమ్ మిరర్ ): నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలను గుర్తించి నెలమట్టం చేయడం జరుగుతుందని మణికొండ మున్సిపాలిటీ టౌన్‌ప్లానింగ్ అధికారి సంతోష్‌సింగ్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పంచవటి కాలనీలో ఓ బిల్డర్ నాలుగు ఫ్లోర్‌ల అనుమతి తీసుకోని ఇష్టానుసారంగా రెండు ఫోర్లు అదనంగా నిర్మించడంతో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఈ అదనపు అంతస్తులను కూల్చివేశారు. గతంలో ఈ నిర్మాణానికి నోటీసులు సైతం అందించామని వాటిని బెఖాతరు చేశారన్నారు. ప్రతి ఒక్కరు నియమనిబంధనలు పాటిస్తు సక్రమంగా అనుమతులు తీసుకోని నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తే వాటిని గుర్తించి కూల్చివేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాపుగల్లు గ్రామంలో పక్కాగా ఇళ్ల స్థలాలు అప్పగించాలి...

### ఆర్డిఓ ఎమ్మార్వో లకు వినతి



**కోదాడ మే 26 ( క్రైమ్ మిర్రర్) కోదాడ:** మండల పరిధిలోనికాపుగల్లు గ్రామంలో పేద ప్రజలకు పక్కాగా ఇళ్ల స్థలాలు అప్పగించాలి అని నాయకులు వెలది పద్మావతి, బోస్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ లకు వినతిపత్రం అందించి మాట్లాడారు. ప్రభుత్వం గతంలో కాపుగల్లు గ్రామస్తులు కి పట్టాలు కూడా ఇచ్చిందని దానిలో చాలామంది గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. వారికి పక్కాగా ఇళ్ల స్థలాలు కేటాయించి. మౌలిక సదుపాయాలు అందించాలని కోరారు. గుడిస వాసుల కోసం అనేక పోరాటాలు చేశామని తెలిపారు. తమ వైపు పెట్టిన కేసులకు హైకోర్టులో కూడా గెలిచామని తెలిపారు. అధికారులు ప్రభుత్వం స్పందించి పేద ప్రజలకు పక్కాగా ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూర్ ఎమ్మెల్యే నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కనబడటం లేదా



**మందమర్రి టౌన్ మే 26 క్రైమ్ మిర్రర్:** ఐఎన్టియుసి నాయకులు కాంపల్లి సమ్మయ్య చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పై చేసిన విమర్శలు సరైనవి కావని సోమవారం మందమర్రి కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎన్నో సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ చేయాలని మంద కృష్ణ మాదిగ ఉద్యమం చేస్తున్న ఏ రోజు వర్గీకరణ చేయవద్దని ఉద్యమాన్ని విమర్శించిన దాఖలు లేవని అన్నారు. హైదరాబాదులోని మాల మహా సింహ గర్జన సభలో మాలల హక్కుల అభివృద్ధి గురించి మాట్లాడారు తప్ప వర్గీకరణ వద్దని ఎక్కడ అనలేదన్న విషయం తెలుసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసినప్పుడు ఏ బి సి డి లలో రిజర్వేషన్ పెంచాలని మాల ఎమ్మెల్యేలు తెలిపారు కానీ వర్గీకరణను విమర్శించలేదని చెప్పారు. వంశీకృష్ణ ఎంపీగా గెలిచిన తర్వాత పార్లమెంటులో రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంచాలని ఇన్కమ్ టాక్స్ తీసివేయాలని కార్మికుల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేసిన రోజు మీ ఐఎన్టియుసి నాయకులు వారికి పాలాభిషేకం చేసిన విషయం మరచిపోయావా అని ప్రశ్నించారు. కాకా ఫ్యామిలీ గత 70 సంవత్సరాలుగా ప్రజల పక్షాన కార్మికుల పక్షాన నిలబడి కుటుంబం మొత్తం సేవ చేస్తున్నారని ఏ రోజు ఎక్కడ అవినీతికి పాల్పడ్డ దాకాలు లేవని దళితునివైయుండి ఒక దళిత ఎమ్మెల్యేని విమర్శించడం నీకు ఎంతవరకు న్యాయం అని సూచించారు. సింగరేణిలో జరిగిన కార్మిక ఎన్నికలలో ఐఎన్టియుసిని గెలిపించుకోవడానికి ఎమ్మెల్యే ఎంతగానో కృషి చేసినప్పటికీ ఐఎన్టీయూసీ సభ్యులైన మీ పై నమ్మకం లేక వేరే యూనియన్ ని గెలిపించుకోవడం జరిగిందని మొదటగా మీ యొక్క లోటుపాట్లు చూసుకొని కార్మికులకు న్యాయం చేసే విధంగా ఉండాలి కానీ కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు నీకు లేదని అన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో రెండు వందల కోట్లకు పైచిలుకు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని నెలలో 20 రోజులు జనాల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకొని అధికారులను వెంటనే ఆదేశించి ఆ యొక్క సమస్యలను తీర్చుతున్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసాఅని చెప్పారు. ఎమ్మెల్యే పై మళ్లీ ఇలాంటి విమర్శలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని నీకు తగిన గుణపాఠం చెపుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, పత్రిక సమావేశం ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరు లక్ష్మణ్, నాయకులు పైడిమాల నర్సింగ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నేరువట్ల శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షులు ఎండి జమీల్, గుడ్ల రమేష్, ఎండి పాషా, కనకంరాజు ఎండి సుకురు, తిరుమల్, సోతుకు ఉదయ్, మాయ తిరుపతి, దుర్గం ప్రభాకర్, బుర్ర ఆంజనేయులు, అందు గుల లక్ష్మణ్, బండి శంకర్ గౌడ్, ఎర్ర రాజు, ఆలం శంకరు, సురేందర్, జావిద్, ఇస్సాకు, లక్ష్మణ్, సామ్యూల్, వీరన్న, వెంకటాద్రి, అంజి, ఆడెపు వేణు, సారంగం తదితరులు పాల్గొన్నారు.



## నూతన మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డి కుల్కచర్ల మార్కెట్ కమిటీ నూతన కార్యాలయంను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి సన్మానించి బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గొలుసుని భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ సత్యహరిచంద్ర, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పెంటమీది వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమ్మలి రామచంద్రయ్య భరత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాకలి పల్లి శేఖర్ బక్కని శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులను నష్టపరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

### బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** ముజాహిద్ పూర్ ఐకెపి సెంటర్ లో జరుగుతున్న ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు నష్టపోతున్న సమాచారన్ని తెలుసుకొని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అధికారులు వడ్లు తూకం చేయకుండా వాటిని మిల్లుకు పంపకుండా ఉండటం వల్ల వర్షాలు కురిసి వడ్లు మొలక రావడం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. అధికారులతో మాట్లాడి వెంటానే వడ్లు తూకం చేసి మిల్లులకు పంపకపోతే చర్యలు తీసుకోవడం తప్పని సరి అని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు బిఆర్ఎస్ ప్రభుత్వం అరచేతితో రైతులకు వైకుంఠం చూపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినంక కూడా రైతులను మోసం చేస్తూ, సన్న వడ్లకు 500 రూపాయలు పెంచుతా అన్న మాట నెరవేర్చకుండా ఉన్న వడ్లు కొనుగోలు చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రస్తుతం ఇచ్చే వరి ధాన్యానికి క్వింటాలుకు 2320 రూపాయలు కూడా కేంద్ర ప్రభుత్వ నరేంద్రమోదీ ప్రకటించిన ధరనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్, బీజేపీ పార్టీ జిల్లా నాయకులు చంద్రలింగం, మోనాచారి, బిచ్చయ్య , బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్, బీజేపీ ఉపాధ్యక్షులు కొండా అంజి, రాతికింది రాజు, శ్రీనివాస్, శివ ,సంతోష్, రైతులు చిన్నోజి, పెంటయ్య, నీల్య నాయక్, ఖయ్యూమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశం

### కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు మేలు

### ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు పంపిణి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పరిగి ఎంఎల్ఏ డాక్టర్ టి.రాంమ్మోహన్ రెడ్డి





క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే టి.రాంమ్మోహన్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ రెండో విడత ప్రొసీడింగ్స్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అంతకుముందు ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయించి ఇచ్చామని, వాటిలో ఇప్పుడు నివసిస్తున్న వారు ఎంతోమంది ఉన్నారని వారు తెలియజేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు డబల్ బెడ్ రూమ్ ఇస్తామని చెప్పి ఏ ఒక్క గ్రామానికి కూడా ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం యొక్క అమోసాన్ని గమనించి మీరందరూ కష్టపడి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారాల్లోనికి తీసుకువచ్చారని వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పరిగి నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామానికి అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత తీసుకుంటామని వారు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు క్షేమంగా ఉండాలని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పైన సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సన్న బియ్యం పంపిణీ మన తెలంగాణ రాష్ట్రంలోనే తప్ప వేరే రాష్ట్రంలో ఎక్కడ కూడా లేదు అన్నారు. అలాగని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా యువతకు రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా ఒక్కొక్కరికి 50 వేల నుంచి 4 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందని వారు గుర్తు చేశారు. అందుకు మనము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ కుల్కచర్ల పిఎసిఎస్ చైర్మన్ కనకం.మొగులయ్య, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, శ్రీ పాంబండ రామలింగేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ సత్యహరిచంద్ర కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రావిర్యాల యోగా ఆశ్రమంలో విద్యార్థులకు లీడ్ ఇండియా టీమ్ శిక్షణ





### మంచి ఆలోచనలతో విశ్వ విజేతలుగా మారొచ్చు౹ కె ఎల్ ఆర్

### యోగా ఆశ్రమంలో విద్యార్థులకు పాఠాలు చెప్పిన కిచెన్న గారి లక్ష్మారెడ్డి

### విద్యార్థులు మానసిక, శారీరకంగా ధృఢంగా ఉండాలి౹ కె ఎల్ ఆర్

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** దేశంలో ఉన్న యువతీయువకుల ఆలోచన విధానంలో మార్పులు వస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించడం పెద్ద కష్టమేమి కాదని లీడ్ ఇండియా,కి ఎల్ ఆర్ ట్రస్టు అధినేత, మాజీ లెక్చరర్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ మేరకు మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల శ్రీ గాయత్రి యోగా ఆశ్రమంలో రెండు రోజుల పాటు లీడ్ ఇండియా టీమ్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను వెలికి తీసేందుకు లీడ్ ఇండియా టీమ్ కృషి చేస్తోందని అన్నారు. సమాజం, తల్లిదండ్రులను గౌరవిస్తూ... వ్యక్తిగతంగా ఉన్నతంగా ఎలా బతకాలో శిక్షణలో పలు అంశాలపై శిక్షణ ఇస్తారు. ధైర్యసహసాలతో... గొప్ప ఆలోచనలు, ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో ముందుకెళ్తే విశ్వనాయకత్వం వహించే మార్పు వస్తుందని లక్ష్మారెడ్డి చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన చిన్నారులకు పలు అంశాలపై పాఠాలు చెప్పిన కిచ్చెన్నగారు... వారితో కలిసి నేలపై కూర్చుని ఫోటోలు దిగారు. ఈకార్యక్రమంలో యోగా ఆశ్రమ నిర్వాహకులు, నిమ్మ దామోదర్ రెడ్డి,నిమ్మ రవీందర్ రెడ్డి,లీడ్ ఇండియా టీమ్, కె ఎల్ ఆర్ ట్రస్టు సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సుధాకర్ రెడ్డి తల్లి రాజమ్మకు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**గండిపేట్ : (క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్దేవపల్లి డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సుధాకర్ రెడ్డి తల్లి, కీ?శే? రాజమ్మ ఇటీవల పరమపదించగా, ఆమె దశదిన కర్మ కార్యక్రమం ప్రజా భవన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై, ఆమె చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించి, హృదయపూర్వకంగా నివాళులర్పించారు. అనంతరం సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎప్పటికీ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు హాజరై, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కెసిఆర్ అన్నారు

(మొదటి పేజీ తరువాయి)



హైదరాబాద్,మే26(ఆర్ఎన్ఎ): కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే అని చెప్పాను.. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా? అని ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి నుంచి కరెంటు ఉత్పత్తి కాలేదని చెప్తే కేసీఆర్ నుంచి సమాధానం లేదు.. మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం.. 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన.. 2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అని భట్టి అన్నారు. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్ కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఇక, 22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లలో గిరిజనుల గురించి ఏనాడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. సాగు చేసుకుంటుంటే ఆడవాళ్ళు అని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు.. మా ప్రభుత్వంలో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం అమలు చేస్తున్నాం.. అడవీని రక్షిస్తూనే.. అడవి బిడ్డల ఆత్మగౌరంగా బతికేందుకు ఏర్పాట్లు- చేస్తున్నాం.. గత ప్రభుత్వ హయంలో పెండింగ్ లో ఉంచిన రూ. 8వేల కోట్ల బకాయిలు తీర్చాం.. దెయ్యాలకు నాయకత్వం వహించిన వాళ్ళు దేవుడెలా అవుతారని అడిగారు. ప్రజలను వేధించే దెయ్యాలను తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.. ఈ రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం, ప్రజలకు పంచేస్తామన్నారు. ప్రజల పక్షమే, మా పాలన లక్ష్యం.. పాలమూరు జిల్లాలో కట్టిన ప్రతి ప్రాజెక్ట్ కాంగ్రెస్ కట్టిందే.. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.. ప్రాధాన్యతగా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తాం.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును నిత్యం పర్యవేక్షిస్తూ.. అవసరమైన చోట భూసేకరణకు నిధులు విడుదల చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం. రాష్ట్రంలో ఇళ్లులేని కుటు-ంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం.

# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని



మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశిరచుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు- రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్-అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు-, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు- చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్-అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ- పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోడీ అన్నారు.అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.



## దుబ్బచర్ల గ్రామ మాజీ సర్పంచ్ నేనవత్ వెంకట్ రాములు నాయక్ మృతి

### అంతిమ యాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు నేనవత్.వెంకట్ రాములు నాయక్ స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి దుబ్బచర్ల గ్రామం చేరుకుని వెంకట్ రాములు నాయక్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని తెలియ జేసీ అంతిమ యాత్రలో పాల్గొన్నారు.వారితో పాటు మహేశ్వరం మండల పి.ఎ.సి.ఎస్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా డి.సి.ఎం.ఎస్ డైరెక్టర్ మంచే.పాండు యాదవ్,పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్,మాజీ సర్పంచ్లు సిల్వా రెడ్డి,మంత్రి.రాజేష్ ,జాటోత్ మోతిలాల్ నాయక్,,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కవిత లేఖ ఎఫెక్ట్

### బిజెపిపై విమర్శలకు దిగిన కెటిఆర్

### చర్లపల్లి రైల్వే స్టేషన్, ఢిల్లీ విమానాశ్రాయలపై పోస్ట్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీజేపీని ఎందుకు విమర్శించటం లేదని పార్టీ మహిళా నేత.. మరో పక్క సొంత చెల్లెలైన కల్వకుంట్ల కవిత లేఖాస్త్రం సంధించడంతో ..దాని ప్రభావమో ఏమో కానీ... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం బీజేపీని టార్గెట్ చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్, ఢిల్లీ విమానాశ్రయం వీడియోలు పెట్టి సోషల్ మీడియాలో సెటైర్లు వేశారు. హైదరాబాద్‌లో రూ.430 కోట్లు- ఖర్చు పెట్టి కట్టిన చర్లపల్లి రైల్వే స్టేషన్ అయినా, లేదా ఢిల్లీ విమానాశ్రయం పైకప్పులైనా, బిజెపి మార్క్ చాటిచెప్పటానికి ఒక సాధారణ వర్షం సరిపోతుంది. అంటూ ఎద్దేవా చేశారు. గతేడాది ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో ఊడిపోయిన పైకప్పు ఇదే కాదా? అంటూ అప్పటి వీడియో పోస్ట్ చేసిన కేటీఆర్.. చర్లపల్లి రైల్వే స్టేషన్లో పై కప్పు రేకులు ఊడిపడుతున్న వీడియో కూడా జతచేసి కామెంట్ చేశారు. వీటన్నింటినీ కూల్చివేసేందుకు ఒకే ఒక వర్షం పట్టిందన్నారు. వాళ్లు సరిగ్గా పైకప్పును కూడా నిర్మించలేకపోవడం విచారకరం. కానీ.. కాళేశ్వరం గురించి కామెంట్లు- చేయాలనుకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. బిజెపి ప్రవేశపెట్టిన షేప్‌షిఫ్టర్ పైకప్పుల అద్భుతమైన కొత్త మోడల్‌ను ఏ ఏజెన్సీ నిర్వహిస్తోందనని నేను ఆశ్చర్యపోతున్నాను?! అంటూ కామెంట్ చేశారు కేటీఆర్. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## ఒకే ఎన్నికతో దేశానికి ఎంతో మేలు

చెన్నై: ఒకేదేశం ఒకే ఎన్నిక అవసరమని, దేశ ప్రగతికి అది ఎంతగానో దోహద పడుతుందని జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. తరచూ ఎన్నికల వల్ల అభివృద్ధి కుంటుపడడమే గాకుండా, భారీగా ప్రజాధనం వృధా అవుతోందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెన్నైలోని తిరువాన్మియూర్‌లో జరిగిన 'వన్ నేషన్-వన్ ఎలక్షన్' అనే సెమినార్‌కు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సెమినార్‌లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. తిరువల్లువర్, భారతియార్, ఎంజీఆర్ జీవించిన నేల తమిళనాడు.. తమిళనాడు సిద్ధుల భూమి. తమిళ దేవుడు మురుగన్ భూమి.. నేను తమిళనాడులో నివసించాను.. నేను చెన్నైలో పెరిగాను.. నేను తమిళనాడు వదిలి వెళ్ళిపోయినా, తమిళనాడు నన్ను వదిలి వెళ్ళలేదు అని అన్నారు. వేర్వేరు ఎన్నికలు నిర్వహించడం వల్ల భారత్ భారీ వ్యయాలను ఎదుర్కొంటోంది. ఎన్నికల కారణంగా, అధికారులు, పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నం కావాల్సి వస్తుంది. ఒకే దేశం, ఒకే ఎన్నికతో దేశం ప్రగతి పథంలో ప్రయాణిస్తుంది. ఒక దేశం, ఒక ఎన్నిక ఎన్నికల ఖర్చులను గణనీయంగా తగ్గించగలదని అన్నారు. ఒక దేశం, ఒక ఎన్నిక గురించి చాలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే అంశంపై ప్రతిపక్ష పార్టీలు డబుల్ గేమ్ ఆడుతున్నాయి. కరుణానిధి ఒకే దేశం, ఒకే ఎన్నికల వ్యవస్థను సమర్థించారు. కరుణానిధి జస్టిస్ ఫర్ ది హార్ట్‌లో ఒక దేశం, ఒక ఎన్నికల వ్యవస్థను సమర్థిస్తున్నట్లు- పేర్కొన్నారు. కరుణానిధి మద్దతు ఇచ్చిన ఒకే దేశం, ఒకే ఎన్నికల వ్యవస్థను స్టాలిన్ వ్యతిరేకించడం వింతగా ఉందన్నారు. అత్తగారు పగలగొడితే, అది మట్టి కుండ.. 'కోడలు పగలగొడితే బంగారు కుండ' అన్నట్లు-గా ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలు గెలిస్తే, వారు ఈవీఎంలకు మద్దతుగా మాట్లాడతారు.

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు...

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తన సోదరుడు కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేయడంపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. ఈ నోటీసులను ఆమె తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇటువంటి చర్యలకు పాల్పడుతోందని ఆమె ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడుతున్న రాజకీయ క్రీడలో భాగంగానే కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు వచ్చాయని అర్థమవుతోందని అన్నారు. తమ పార్టీ నాయకులను లక్ష్యంగా చేసుకుని వరుసగా నోటీసులు జారీ చేయడం వెనుక రాజకీయ దురుద్దేశం ఉందని స్పష్టంగా తెలుస్తోందని ఆమె తన 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, "ప్రభుత్వ వైఫల్యాల నుంచి, ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నోటీసులు ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ క్రీడలో భాగంగానే ఏసీబీ నోటీసులు జారీ అయినట్లు స్పష్టమవుతోంది" అని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు సృష్టించాలని ప్రయత్నించినా, వాటన్నింటినీ తట్టుకుని నిలబడే చరిత్ర కేసీఆర్ సైనికులకు ఉందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.



క్రైమ్ మిర్రర్
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

# టాప్ లేపిన కింగ్స్..

## ముంబైపై పంజాబ్ గెలుపు

### ఇంగ్లిస్, ప్రియాన్ష్ సూపర్ షో

### సూర్య మెరుపులు వృథా





ముంబై : ఐపీఎల్-18లో సమిష్టి ప్రదర్శనతో ఇప్పటికే ప్లేఆఫ్స్ బెర్తును ఖాయం చేసుకున్న పంజాబ్ కింగ్స్ మరో స్ఫూర్తివంతమైన ఆటతీరుతో సత్తా చాటింది. లీగ్ దశలో తాము ఆడిన ఆఖరి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను ఓడించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానాని (19 పాయింట్లతో)కి దూసుకెళ్లింది. సోమవారం జైపూర్‌లో ముంబైతో జరిగిన మ్యాచ్‌లో శ్రేయాస్ సేన.. ముంబైని ఏడు వికెట్ల తేడాతో గెలిచి లీగ్ దశను విజయంతో ముగించింది. ముంబై నిర్దేశించిన 185 పరుగుల ఛేదనను ఆ జట్టు.. 18.3 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది. జోష్ ఇంగ్లిస్ (42 బంతుల్లో 73, 9 ఫోర్లు, 3 సిక్సర్లు), ప్రియాన్ష్ ఆర్య (35 బంతుల్లో 62, 9 ఫోర్లు, 2 సిక్సర్లు) వీరబాదుడు బాది ముంబై టాప్-2 ఆశలపై నీళ్లు చల్లారు. మొదట బ్యాటింగ్ చేసిన ముంబై.. సూర్యకుమార్ యాదవ్ (39 బంతుల్లో 57, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించడంతో 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. ప్రియాన్ష్, ఇంగ్లిస్ జోరు ఛేదనలో కింగ్స్ ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ (13) క్రీజులో నిలిచేందుకు ఇబ్బందిపడుతూ ఇన్నింగ్స్ ఐదో ఓవర్‌లోనే నిష్క్రమించినా మరో ఓపెనర్ ప్రియాన్ష్ అండగా మూడో స్థానంలో వచ్చిన ఇంగ్లిస్ చెలరేగిపోయాడు. ప్రియాన్ష్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడగా క్రీజులో కుదురుకున్నాక ఇంగ్లిస్ జోరు పెంచాడు. అశ్వని ఓవర్లో హ్యాట్రిక్ బౌండరీలు బాదిన ఇంగ్లిస్.. హార్దిక్ ఓవర్లో సింగిల్ తీసి ఫిఫ్టీ పూర్తిచేశాడు. ఇదే ఓవర్లో ప్రియాన్ష్.. 4, 6తో హాఫ్ సెంచరీ సాధించాడు. రెండో వికెట్‌కు ఈ ఇద్దరూ 59 బంతుల్లో 109 రన్స్ జోడించి కింగ్స్‌ను గెలుపు దిశగా తీసుకెళ్తుండగా ఎట్టకేలకు శాంట్నర్ 15వ ఓవర్లో ప్రియాన్ష్‌ను ఔట్ చేశాడు. విజయం ముంగిట ఇంగ్లిస్ కూడా నిష్క్రమించినా శ్రేయాస్ (26నా), వధెర (2నా) లాంఛనాన్ని పూర్తిచేశారు.

**నిలబడ్డ సూర్య**

ఈ సీజన్‌లో టాప్ ఫామ్‌లో ఉన్న సూర్య మరోసారి ముంబై ఇన్నింగ్స్‌కు వెన్నెముకగా మారాడు. ఓపెనర్లు రోహిత్ (24), రికెల్టన్ (27) ఫర్వాలేదనిపించినా ఆశించిన స్థాయిలో మెరుపులు మెరిపించలేదు. రికెల్టన్ ఆరో ఓవర్లో యాన్సెన్ బౌలింగ్‌లో శ్రేయాస్‌కు క్యాచ్ ఇవ్వడంతో సూర్య క్రీజులోకి వచ్చాడు. అతడు జెమీసన్ 9వ ఓవర్‌లో 6, 4, 4తో స్కోరువేగం పెంచాడు. కానీ బ్రర్ మరుసటి ఓవర్లో రోహిత్‌ను ఔట్ చేశాడు. తిలక్ (1), విల్ జాక్స్ (17) నిరాశపరచగా మిడిల్ ఓవర్స్‌లో పంజాబ్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేయడంతో ముంబై ధాటిగా ఆడలేకపోయింది. కానీ హార్దిక్ (26) రెండు బౌండరీలు, రెండు సిక్సర్లతో ముంబై ఇన్నింగ్స్‌కు ఊపు తెచ్చాడు. అయితే అతడు యాన్సెన్ ఓవర్లో నిష్క్రమించినా ఆఖర్లో నమన్ (20)తో కలిసి సూర్య మెరుపులు మెరిపించి ముంబైకి పోరాడే స్కోరును అందించాడు.



## సాత్విక్-చిరాగ్ జోడీ రీఎంట్రీ

### నేటి నుంచే సింగపూర్ ఓపెన్

సింగపూర్ : మూడు నెలల స్వల్ప విరామం తర్వాత భారత డబుల్స్ బ్యాడ్మింటన్ ద్వయం సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ఆటకు పునరాగమనం చేయనున్నారు. మంగళవారం నుంచి మొదలుకాబోయే బీడబ్ల్యూఎఫ్ సింగపూర్ ఓపెన్ సూపర్ 750 టోర్నమెంట్‌లో ఈ ప్రపంచ మాజీ నెంబర్ వన్ జోడీ బరిలోకి దిగనున్నారు. ఈ ఏడాది మార్చిలో ఆల్‌ఇంగ్లండ్ చాంపియన్‌షిప్స్ ఆడిన సాత్విక్-చిరాగ్ జంట.. ఆ తర్వాత పలు కారణాలతో కీలక టోర్నీలకు దూరంగా ఉంది. తొలి రౌండ్‌లో ఈ భారత జోడీ.. మలేషియా ద్వయం చూంగ్ హెూన్-మహ్మద్ హైకల్‌తో తలపడనున్నారు. పురుషుల సింగిల్స్‌లో భారత స్టార్ షట్లర్లు హెచ్‌ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్, ప్రియాన్షు రజావత్, కిరణ్ జార్జి పోటీలో ఉన్నారు. ఇక మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు భారత బృందాన్ని నడిపించనుంది. సింధుతో పాటు అన్మోల్ ఖర్బ్, మాళవిక బన్సోద్, అనుపమ ఉపాధ్యాయ అదృష్టాన్ని పరీక్షించనుకోనున్నారు. సింగిల్స్ విభాగాల్లో భారత షట్లర్లు గత కొన్నాళ్లుగా ఆశించిన స్థాయిలో రాణించలేక చతికిలపడుతుండగా సింగపూర్ ఓపెన్‌లో వాళ్లకు కఠిన సవాల్ ఎదురుకానుంది. గత వారం మలేషియా మాస్టర్స్‌లో ఫైనల్ చేరిన కిడాంబి శ్రీకాంత్.. ఈ టోర్నీకి దూరంగా ఉన్నాడు. మహిళల డబుల్స్‌లో భారత స్టార్ పెయిర్ త్రిసా జాలీ-గాయత్రి గోపీచంద్‌తో పాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా క్రాస్టో-ధ్రువ్ కపిల బరిలో ఉన్నారు.

## వరల్డ్ యూత్ గేమ్స్‌కు చికీత

### ఆగస్టులో కెనడాకు వెళ్లనున్న పెద్దపల్లి క్రీడాకారిణి

### దేశంలో ఎంపికైన ముగ్గురిలో ఒకరు




పెద్దపల్లి: ఇటీవలి కాలంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలకడగా రాణిస్తున్న పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికీత.. సోమవారం వరల్డ్ యూత్ గేమ్స్‌కు ఎంపికైంది. ఈ నెల 21-25వ మధ్య పూణేలోని ఆర్మీ స్పోర్ట్స్ ఇన్‌స్టిట్యూట్ (ఏఎస్ఐ)లో ట్రయల్స్ జరగగా, ఆర్చరీ కాంపౌండ్‌లో దేశం నుంచి ముగ్గురు ఆర్చర్లు వరల్డ్ యూత్ గేమ్స్‌కు ఎంపికయ్యారు. వారిలో పర్నిత్ కౌర్(పంజాబ్), దీక్షల్(మహారాష్ట్ర)తో పాటు చికీత ఒకరు. ఈ ముగ్గురూ ఆగస్టులో కెనడా వెళ్లనున్నారు. ఇటీవల చైనాలోని అవైన్‌లో జరిగిన స్టేజ్-2 పోటీల్లో ప్రపంచంలోని 30దేశాలు పాల్గొనగా, తెలంగాణ నుంచి చికీత, ఆంధ్రప్రదేశ్ నుంచి జ్యోతి సురేఖ, మహారాష్ట్ర నుంచి మధుర పాల్గొని భారత్‌కు సిల్వర్ మెడల్‌ను తెచ్చారు. ఇప్పుడు వరల్డ్ యూత్ గేమ్స్‌కు సైతం చికీత ఎంపిక కావడంపై పెద్దపల్లి జిల్లా వాసులు, క్రీడాభిమానాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చాంపియన్ల శుభారంభం

### రెండో రౌండ్‌కు అల్కరాజ్, స్వియాటెక్

### ఫ్రెంచ్ ఓపెన్





పారిస్: ప్రతిష్టాత్మక ఫ్రెంచ్ ఓపెన్‌లో డిఫెండింగ్ చాంపియన్లుగా బరిలోకి దిగిన కార్లోస్ అల్కరాజ్ (స్పెయిన్), ఇగా స్వియాటెక్ (పోలండ్) తొలి రౌండ్ విజయాలతో టోర్నీలో శుభారంభం చేశారు. సోమవారం జరిగిన మొదటి రౌండ్ పోటీలలో ఈ ఇద్దరూ తమ ప్రత్యర్థులను చిత్తు చేసి తదుపరి రౌండ్‌కు ముందంజ వేశారు. పురుషుల సింగిల్స్‌లో రెండో సీడ్ అల్కరాజ్.. 6-3, 6-4, 6-2తో జెప్పిరి (ఇటలీ)పై అలవోక విజయం సాధించాడు. గేమ్‌లో 31 విన్నర్లు కొట్టిన నయా స్పెయిన్ బుల్.. 14 సర్వీస్ గేమ్‌లను గెలుచుకుని అరగంటలోనే ఆటను ముగించాడు. మహిళల సింగిల్స్‌లో స్వియాటెక్.. 6-3, 6-3తో రెబెక శ్రమకోవ (స్లోవేకియా)పై గెలిచింది. వరుస సెట్లలో నెగ్గినా గెలుపు కోసం స్వియాటెక్ గంటా 24 నిమిషాల పాటు చెమటోడ్చక తప్పలేదు. మ్యాచ్‌లో 25 విన్నర్లు కొట్టిన ఈ పోలండ్ అమ్మాయి.. 17 తప్పిదాలు చేసి తడబాటుకు గురైనా మ్యాచ్‌ను కాపాడుకుంది. రెండో రౌండ్‌లో స్వియాటెక్.. ఇంగ్లండ్ అమ్మాయి ఎమ్మా రడుకానుతో తలపడనుంది.

**ఒసాకాకు షాక్**

మిగిలిన మ్యాచ్‌ల విషయానికొస్తే మహిళల సింగిల్స్‌లో నవోమి ఒసాకా (జపాన్).. 7-6 (7/1), 1-6, 4-6తో బడోస (స్పెయిన్) చేతిలో ఓడి మరోసారి తొలిరౌండ్‌కే ఇంటిబాట పట్టింది. రడుకాను, రిబాకినా (కజకిస్థాన్), కొలిన్స్ (అమెరికా) తొలి రౌండ్ విఘ్నాలను అధిగమించారు. పురుషుల సింగిల్స్‌లో ఏడో సీడ్ కాస్పర్ రూడ్ (నార్వే), బెన్ షెల్టన్ (అమెరికా), సిట్సిపస్ (గ్రీస్) రెండో రౌండ్‌కు దూసుకెళ్లగా నాలుగో సీడ్ టేలర్ ఫ్రిట్జ్ (యూఎస్)కు తొలి రౌండ్‌లోనే షాక్ తగిలింది.



## తేజస్వినికి స్వర్ణం

ఢిల్లీ: జర్మనీలోని సుహ్లాలో జరుగుతున్న ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ వరల్డ్ కప్‌లో భారత యువ షూటర్ తేజస్విని స్వర్ణంతో మెరిసింది. మహిళల 25 మీటర్ల పిస్టోల్ ఈవెంట్‌లో ఆమె 31 పాయింట్లు స్కోరు చేసి పసిడి కైవసం చేసుకుంది. సోమవారం ఇక్కడ జరిగిన ఫైనల్‌లో 8 మంది పాల్గొనగా తేజస్విని..గురి తప్పని ప్రదర్శనతో అగ్రస్థానాన నిలవగా బెలారస్ షూటర్ అలినా 29 పాయింట్లతో రజతం, మిరియమ్ జాకో (హంగేరి) 23 పాయింట్లతో కాంస్యం సొంతం చేసుకున్నారు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో 575 పాయింట్లు స్కోరు చేసి ఫైనల్‌కు అర్హత సాధించిన 20 ఏండ్ల ఈ హర్యానా అమ్మాయి.. తుది పోరులోనూ రాణించింది. తేజస్విని స్వర్ణంతో ఈ టోర్నీ పాయింట్ల పట్టికలో భారత్ మొత్తం 11 పతకాలతో అగ్రస్థానంలో నిలవడం విశేషం.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# మాజీ మంత్రి కాకాణికి 14 రోజుల రిమాండ్

**అక్రమ మైనింగ్ కేసులో కాకాణికి రిమాండ్**

**రిమాండ్ విధించిన వెంకటగిరి కోర్టు**

**కాకాణిని నిన్న అదుపులోకి తీసుకున్న పోలీసులు**



క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ ఆరోపణల కేసులో అరెస్టయిన వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి నెల్లూరు జిల్లా వెంకటగిరి కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది.నెల్లూరు జిల్లా పరిధిలోని పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై పలు తీవ్రమైన అభియోగాలు నమోదయ్యాయి. క్వార్ట్జ్ ఖనిజాన్ని అక్రమంగా తవ్వడం, దాన్ని అక్రమంగా రవాణా చేయడం, నిబంధనలకు వ్యతిరేకంగా పేలుడు పదార్థాలు ఉపయోగించడం వంటి ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, ఈ అక్రమ మైనింగ్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నించిన స్థానిక గిరిజనులను బెదిరించారన్న ఆరోపణలు కూడా ఆయనపై ఉన్నాయి. ఈ కేసులో కాకాణిని ఏ4గా పోలీసులు పేర్కొన్నారు. కోర్టు రిమాండ్ విధించడంతో ఆయన్ను జైలుకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డిని బెంగళూరులో ఆంధ్రప్రదేశ్ పోలీసులు నిన్న అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అనంతరం ఈ ఉదయం ఆయన్ను నెల్లూరులోని జిల్లా పోలీసు శిక్షణా కేంద్రం నుంచి భారీ భద్రతా ఏర్పాట్ల నడుమ వెంకటగిరి కోర్టుకు తరలించారు. మొత్తం తొమ్మిది పోలీసు వాహనాల కాన్వాయ్‌తో, ప్రత్యేక పోలీసు బలగాల పహారాలో ఆయనను వెంకటగిరికి తీసుకొచ్చి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయమూర్తి, కాకాణికి జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ ఆదేశాలు ఇచ్చారు.

# గాజాపై మరోమారు వైమానిక దాడి

**పాఠశాలపై దాడిలో 40మంది మృత్యువాత**

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** గాజాలో తాజాగా జరిగిన ఇజ్రాయెల్ వైమానిక దాడులు మరోసారి అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఒక పాఠశాలపై జరిగిన ఈ దాడి కారణంగా 40 మంది మరణించారు. ఈ దాడి గాజా నగరంలోని ఒక పాఠశాలపై జరిగింది. ఇక్కడ పలు కుటుంబాలు ఆశ్రయం పొందుతున్నాయి. ఇజ్రాయెల్ సైన్యం ఈ పాఠశాలలో హమాస్ కమాండ్ సెంటర్ ఉందని పేర్కొంది. అయితే ఈ వాదనపై స్థానికులు, అంతర్జాతీయ సంస్థలు సందేహం వ్యక్తం చేశాయి. ఈ దాడిలో మరణించిన వారిలో పిల్లలు, మహిళలు కూడా ఉన్నారని నివేదికలు సూచిస్తున్నాయి. ఈ దాడి గాజాలోని ఒక రద్దీ ప్రాంతంలో జరిగింది. అక్కడ పాఠశాలలు తరచూ ఆశ్రయ కేంద్రాలుగా ఉన్నాయి. స్థానిక ఆసుపత్రుల నివేదికల ప్రకారం, ఈ దాడిలో 40 మంది మరణించగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికులలో భయాందోళనలను రేకెత్తించింది. ఎందుకంటే పాఠశాలలు సాధారణంగా సురక్షిత ప్రాంతాలుగా పరిగణించబడతాయి. ఈ దాడి అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించినట్లు- విమర్శలు వస్తున్నాయి. ఎందుకంటే సామాన్య పౌరులు, ముఖ్యంగా పిల్లలు ఈ హింసలో బాధితులయ్యారు.ఈ ఘటన గాజాలోని జన జీవనాన్ని మరింత దిగ్భ్రాం÷-రతికి గురిచేసింది. ఇది మానవ హక్కులు, అంతర్జాతీయ చట్టాలపై మరోసారి ప్రశ్నలను లేవనెత్తింది. గాజా స్ట్రిప్, దశాబ్దాలుగా ఇజ్రాయెల్-పాలస్తీనా ఘర్షణకు కేంద్ర బిందువుగా మారిపోయింది. హమాస్, గాజాను నియంత్రించే సైనిక సంస్థ ఇజ్రాయెల్‌తో దీర్ఘకాల విభేదాలను కలిగి ఉంది. ఈ విభేదాలు తరచూ హింసాత్మక ఘర్షణలకు దారితీస్తున్నాయి. ఇందులో ఇజ్రాయెల్ వైమానిక దాడులు, హమాస్ రాకెట్ దాడులు ప్రధానమైనవి. తాజా దాడులు ఒక స్థానిక పాఠశాలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఈ ఘర్షణ మరోసారి హాట్ టాపిక్‌గా మారిపోయింది.ఐక్యరాష్ట్ర సమితిసహా ఇతర మానవ హక్కుల సంస్థలు ఈ దాడిని ఖండించి, దీనిపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశాయి. ఈ సమయంలో అనేక మంది సోషల్ మీడియా వేదికగా దాడి చిత్రాలను పంచుకుంటు-న్నారు. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య ఘర్షణ దశాబ్దాలుగా కొనసాగుతోంది. గాజా స్ట్రిప్, హమాస్ నియంత్రణలో ఉన్న ప్రాంతం కాగా, ఇజ్రాయెల్ భద్రతా దళాలకు, హమాస్ మధ్య తరచూ ఘర్షణ కేంద్రంగా మారింది. తాజా దాడులు హమాస్ నుంచి ఇజ్రాయెల్ ప్రతిస్పందనగా నిర్వహించినట్లు- తెలుస్తోంది. ఈ దాడి గాజా ప్రజల జీవన పరిస్థితులపై మరింత ప్రభావం చూపించింది. ఇప్పటికే ఆర్థిక ఆంక్షలు, మౌలిక సదుపాయాల కొరత, నిరంతర హింసతో సతమతమవుతున్న గాజా ప్రజలు, ఈ దాడి వల్ల మరింత బాధలను ఎదుర్కొంటున్నారు.

# బంగ్లాను అమెరికాకు అమ్మే యత్నాలు

**యూనస్ ప్రభుత్వంపై షేక్ హసీనా మండిపాటు**

న్యూఢిల్లీ,మే 26(ఆర్ఎన్ఎ): మహమ్మద్ యూనస్ ఆధ్వర్యంలోని తాత్కాలిక ప్రభుత్వం దేశాన్ని అమెరికాకు అమ్మేస్తున్నారని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్రంగా విమర్శించారు. తన అవామీలీగ్ పార్టీని యూనస్ సర్కార్ నిషేధం విధించడాన్ని ఆమె ఖండించారు. అది రాజ్యాంగ విరుద్ధమన్నారు. తన పార్టీ ఫేస్ బుక్ ఖాతాలో షేక్ హసీనా ఆడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. యూనస్ తీవ్రవాద గ్రూప్ ల సాయంతో బంగ్లాదేశ్ ప్రభుత్వంపై అధిపత్యాన్ని చేజిక్కించుకున్నారని ఆమె విమర్శించారు. విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఉద్యమం ఉధృతంగా మారడంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి, బంగ్లాదేశ్ నుంచి పరారైన తర్వాత 2024 ఆగస్టు 7న మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి తాత్కాలిక నాయకుడుగా నియమితులయ్యారు. డిసెంబర్ లోగా బంగ్లాదేశ్ లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని ఆర్మీ హెచ్చరించిన నేపథ్యంలో యూనస్ రాజీనామా చేస్తానని బెదిరించినట్లు- వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో షేక్ హసీనా ఈ విమర్శలు చేశారు. తన ప్రభుత్వంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన యూనస్ తన ప్రభుత్వం తీవ్రంగా కంట్రోల్ చేసిన టెర్రరిస్ట్ లకే ప్రభుత్వ పగ్గాలు అప్పగించారని ఆమె విమర్శించారు. సెయింట్ మార్టిన్స్ ద్వీపం కోసం అమెరికా చేసిన డిమాండ్ ను బంగ్లా తొలి ప్రధాని ఆమె తండ్రి ముజిబుర్ రహ్మాన్ అంగీకరించలేదని, దానికోసమే ఆయన తన ప్రాణాలు అర్పించారని, అలాగే తాను అధికారంలో ఉన్నంతకాలం దేశాన్ని అమ్మాలని తాను ఎన్నడూ అనుకోలేదని షేక్ హసీనా వివరించారు.

# నేటినుంచి టిడిపి మహానాడు

(మొదటి పేజీ తరువాయి)





మహానాడు మే ఎండల్లో జరగడంతో ఉక్కపోతలు ఉండేవి. ముందే రుతుపవనాలు రావడంతో ఇప్పటికే వాతవారణం చల్లబడింది. దీంతో కడపలో ఇప్పటికే భారీ ఏర్పాట్లు చేశారు. ఈనెల 27, 28,29 తేదీల్లో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహిస్తున్నది. అందుకు అవసరమైన ఏర్పాట్లకు ఆ పార్టీ శ్రీకారం పలికింది. తొలిరోజు జరిగే ప్రతినిధుల సభ జరుగనుంది. మహానాడు సమీపిస్తుండటంతో కడపలో పసుపు పండగ వాతావరణం నెలకొంది. నగరాన్ని పసుపుమయం చేసే ప్రయత్నాల్లో స్థానిక టీడీపీ నేతలు ఉన్నారు. ఇప్పటికే నగరంలోని ప్రధాన వీధులు, కూడళ్లతోపాటు పాత బైపాస్ రోడ్డు ప్రాంతాలను తోరణాలు, ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లతో అలంకరించారు. మహానాడు జరిగే ప్రాంగణం సమీప ప్రాంతాలన్నింటినీ హోర్డింగ్‌లతో నింపేశారు. అధికారం దక్కడంతో మహానాడును ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని టీడీపీ నిర్ణయించింది. తొలిరోజు ప్రతినిధుల సభతోపాటు రెండవ రోజు సాయంత్రం భారీ బహిరంగ సభ నిర్వహించనుండగా తదనుగుణ ఏర్పాట్లు చేస్తున్నారు. వారం రోజులకుపైగా ప్రాంగణంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతుండగా అవి తుదిదశకు చేరుకున్నాయి. మంగళవారం నుంచి జరగబోయే టీడీపీ మహానాడుకు మంత్రులు కడపకు బయలుదేరి వెళ్తున్నారు. ఇప్పటికే చేరుకున్న మంత్రి నిమ్మల రామానాయుడు మహానాడు ప్రాంగణం వద్ద స్వయంగా పనులు చేపట్టారు. పార పట్టుకుని మట్టి పనులు చేసిన మంత్రి.. తాను ఒక కార్యకర్తనే అనే విషయాన్ని చాటుకున్నారు. వర్షం వల్ల మహానాడు ప్రాంగణంలోకి నీళ్లు చేరాయి. మహానాడు సభా ప్రాంగణ కమిటీ కన్వీనర్‌గా ఉన్న మంత్రి నిమ్మల.. ఈ విషయాన్ని గమనించి స్వయంగా పార పట్టి సభా ప్రాంగణంలో మట్టిని చదును చేశారు. మరోవైపు మంత్రి సవిత కూడా సైకిల్‌పై మహానాడుకు బయలుదేరారు. పార్టీ కార్యకర్తలతో కలిసి సైకిల్ తొక్కుతూ బయలుదేరారు మంత్రి. 44 మంది తెలుగు దేశం కార్యకర్తలతో పెనుకొండ నుంచి కడపకు సైకిల్‌పై ర్యాలీగా పయనమయ్యారు. సత్యసాయి జిల్లా పెనుగొండ పట్టణంలో మంత్రి సవిత ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర చేపట్టారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పచ్చ జెండా ఊపి మంత్రి సవిత సైకిల్ యాత్రను ప్రారంభించారు. అనంతరం వైజంక్షన్ వరకు దాదాపు రెండు కిలో మీటర్ల మేర మంత్రి సైకిల్ తొక్కారు. మరోవైపు కడప జిల్లాలో మహానాడు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంత్రి నారా లోకేష్ మహానాడు వద్దకు రానున్నారు. అంతేకాకుండా ఇప్పటికే మంత్రులు, టీడీపీ నేతలు కడపకు చేరుకున్నారు. మంగళవారం కడప మహానాడుకు టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లనున్నారు. నేటి నుంచి మూడు రోజుల మహానాడు జరుగనుంది. ఇందు కోసం భారీగా ఏర్పాట్లు- చేశారు. కడప జిల్లాలో తొలిసారి జరుగుతున్న మహానాడు కోసం నగరంలో భారీగా స్వాగత తోరణాలను ఏర్పాటు- చేశారు. ఉదయం ప్రతినిధుల నమోదుతో మహానాడు మొదలుకానుంది. తొలిరోజు 27న పార్టీ ప్రతినిధుల సభ, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణతో పాటు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, మంత్రి లోకేశ్ ప్రతిపాదించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియామవళిలో సవరణలపై ప్రధాన చర్చ జరగనుంది. ఆరు సూత్రాల్లో మొదటి రెండు సూత్రాలపై మొదటిరోజు చర్చ జరగనుంది. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. అలాగే రెండో రోజు ప్రతినిధుల సభతో పాటు- పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకుని నివాళులర్పించనున్నారు. ఆరు సూత్రాల్లో మిగిలిన నాలుగు సూత్రాలపై చర్చించి, తీర్మానాలు చేయనున్నారు. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక, ప్రమాణ స్వీకారం తరువాత.. అధ్యక్షుడు ప్రసంగించనున్నారు. ఇక చివరి రోజు భారీ బహిరంగ సభను ఏర్పాటు- చేశారు. ఈ సభకు దాదాపు 5 లక్షల మంది రానున్న నేపథ్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# ఎక్కడకు రమ్మన్నా వస్తా: కూటమి ప్రభుత్వానికి రోజా సవాల్

**పథకాలన్నీ ఆపేసి అప్పులు, అరాచకాలు చేస్తున్నారని రోజా మండిపాటు**

**ఎన్నికల హామీలు గాలికొదిలేశారని ఫైర్**

**హామీలను నెరవేరుస్తామని మహానాడులో తీర్మానం చేయగలరా అని ప్రశ్న**



ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు మేలు చేసే పథకాలను నిలిపివేశారని, రాష్ట్రంలో అప్పులు, అక్రమాలు, అరాచకాలు పెరిగిపోయాయని ఆమె ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు గుప్పించి, ఇప్పుడు వాటిని నెరవేర్చకుండా చేతులెత్తేశారని ప్రభుత్వంపై ఆమె మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ నిర్వహించబోయే మహానాడును ఉద్దేశించి కూడా రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామని మహానాడులో ఒక తీర్మానం చేయగలరా? అంటూ ఆమె సవాల్ విసిరారు. ఇచ్చిన హామీలలో కనీసం ఒక్కటైనా నెరవేర్చినట్లు ప్రజలతో చెప్పించగలరా? అని ప్రశ్నించారు. ఈ విషయంపై చర్చించేందుకు మంగళగిరి, కుప్పం, పిఠాపురం, హిందూపురం.. ఇలా ఎక్కడికి రమ్మన్నా తాను వస్తానని రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు.

# గోదావరిలో 8మంది యువకుల గల్లంతు

**శోకసంద్రంలో కుటుంబ సభ్యులు**

**ఘటనపై చర్యలకు ఆదేశించిన మంత్రి వాసంశెట్టి**

**కోనసీమ,(క్రైమ్ మిర్రర్):** కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమినిలంక వద్ద గోదావరిలో 8 మంది యువకులు గల్లంతయ్యారు. కె.గంగవరం మండలం శు రుల్లంకలో శుభకార్యానికి వెళ్లిన యువకుల్లో 11 మంది స్నానం కోసం గోదావరి నదిలో దిగారు. లోతైన ప్రాంతం కావడంతో 8 మంది గల్లంతుకాగా.. ముగ్గురు సురక్షితంగా బయటకు వచ్చారు. గల్లంతైన వారిని కాకినాడ, రామచంద్రపురం, మండపేటకు చెందిన క్రాంతి, పాల్, సాయి, సతీష్, మహేశ్, రాజేశ్, రోహిత్, మహేశ్‌గా గుర్తించారు. ఓ పెళ్లికి హాజరు అయ్యి తిరిగి వెళ్తుండగా.. గోదావరిలో సరదాగా గడపడానికి వెళ్లారు స్నేహితులు.. కె.గంగవరం మండలం శేరుల్లంక గ్రామంలో ఓ శుభకార్యానికి వచ్చిన కాకినాడ, రామచంద్రపురం, మండపేట గ్రామాలకు చెందిన స్నేహితులు.. సమీపంలో గోదావరిలో స్నానానికి దిగారు.. మొత్తం 11 మంది యువకులు గోదావరిలో స్నానానికి దిగగా.. వీరిలో ఎనిమిది మంది గల్లంతు అయ్యారు.. వీరిలో కాకినాడకు చెందిన నలుగురు శేరుల్లంకకు చెందిన మహేష్‌లు ఉన్నారు.. దీంతో ఆయా కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి.. స్థానికులు ఇచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు, స్థానికుల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు..ఎనిమది మంది యువకులు గల్లంతైన ఘటనపై మంత్రి వాసంశెట్టి సుభాష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# కడప మహానాడుకు సర్వం సిద్ధం

**జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ప్రారంభం**

**తొలిరోజు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రసంగం**

**కడప,(క్రైమ్ మిర్రర్):** రాయలసీమ జిల్లాల నడిబొడ్డున కడప వేదికగా తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణకు సర్వం సిద్ధమైంది. మంగళవారం ఉదయం 8.30 గంటలకు ప్రతినిధుల నమోదుతో పసుపు పండగ ప్రారంభమవుతుంది. అనంతరం ఫొటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరాలు ప్రారంభించనున్నారు. ఉదయం 10.45 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు వేదికపైకి చేరుకుంటారు. చంద్రబాబు పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. అనతరం 'మా తెలుగు తల్లికి' గీతాలాపనతో మహానాడు లాంఛనంగా ప్రారంభమవుతుంది. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమం... కార్యకర్తలకు పెద్దపీట వేయడంతో పాటు పలు చరిత్రాత్మక నిర్ణయాలకు వేదికగా నిలవనుంది.



తొలిరోజు 27న పార్టీ ప్రతినిధుల సభ, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణతో పాటు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, మంత్రి లోకేశ్ ప్రతిపాదించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియామవళి లో సవరణలపై ప్రధాన చర్చ జరగనుంది. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. ఆ తర్వాత పార్టీ కోసం పనిచేసి మృతిచెందిన కార్యకర్తలు, నేతలకు సంతాపం తెలియ జేస్తారు. తర్వాత ప్రధాన కార్యదర్శి నివేదిక సమర్పిస్తారు. 11.30 గంటలకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్వాగతోపన్యాసం చేస్తారు. కోశాధికారి పార్టీ జమాఖర్చుల నివేదిక సమర్పిస్తారు. 11.50 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభోపన్యాసం చేస్తారు. అనంతరం టీడీపీ మౌలిక సిద్ధాంతాలపై చర్చించనున్నారు. స్వర్ణాంధ్ర సాధన, పార్టీ నిర్వహణ, మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ రూపొందించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియమావళిలో సవరణలపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. మండల స్థాయిలో మూడు విడతలు ఒకే పదవి చేసిన వారిని అంతకన్నా పెద్ద పదవికి పంపాలన్న నిర్ణయంతో పాటు పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. భోజన విరామం తర్వాత ఆరు సూత్రాల్లో మొదటిదైన 'కార్యకర్తే అధినేత' , రెండోదైన 'యువగళం'లో అంశంపై చర్చ జరుగుతుంది. మై టీడీపీ యాప్‌తో పాటు కార్యకర్తల సంక్షేమం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా చర్చిస్తారు. రెండో రోజు బుధవారం ప్రతినిధుల సభతో పాటు- పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళి అర్పించనున్నారు.

# దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు

**కేరళలో 400 దాటిని కేసుల సంఖ్య**

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** దేశంలో మరోసారి కరోనావైరస్ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. అన్ని రాష్ట్రాలు కరోన పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. దిల్లీలో ప్రస్తుతం 104 మంది వైరస్‌తో బాధపడుతున్నారు. ఒక వారంలోనే 99 మంది దీని బారినపడటం ఆందోళన కలిగిస్తోంది. కేరళలో కేసుల సంఖ్య 400 దాటింది. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1009గా ఉండగా.. వారం వ్యవధిలో 750 మందికి కొత్తగా కరోనా సోకిందని సోమవారం ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కేసులపరంగా కేరళ మొదటి స్థానంలో ఉండగా.. తర్వాత మహారాష్ట్ర, దిల్లీ, గుజరాత్, కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో వైరస్ తీవ్రత కనిపిస్తోంది. తాజాగా బిహార్‌లో తొలి కేసు నమోదైంది. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీ-వల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపిన సంగతి తెలిసిందే.ఇటీవల ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు- చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీ-వల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటు-న్నారని వైద్య నిపుణులు వెల్లడించారు.

## రెండోమారు తెలంగాణ ఆడపడుచుగా?



'మహానటి' సావిత్రిగా శిఖర సమానమైన అభినయాన్ని ప్రదర్శించిన కీర్తిసురేష్.. 'సర్కారువారి పాట'లో కళావతిగా యువతరం కంటికి కునుకు లేకుండా చేశారు. నటిగా ఈ పొంతన లేని కోణాలు ఆమెను నిజంగానే మహానటిని చేశాయి. ప్రస్తుతం అటు సినిమాలు, ఇటు వెబ్ సిరీస్‌లు అంటూ క్షణం తీరిక లేకుండా కెరీర్ సాగిస్తున్నారు కీర్తి సురేశ్. చెన్నయ్ టూ ముంబై వయా హైదరాబాద్.. ఇది ప్రస్తుతం కీర్తి సురేశ్ పరిస్థితి. 'అక్క' అనే వెబ్ సిరీస్‌తో పాటు, తమిళంలో 'రివాల్వర్ రీటా' అనే సినిమా కూడా చేస్తున్నారు.ఇక తెలుగులో 'బలగం'ఫేం వేణు యల్దెండి దర్శకత్వంలో రూపొందనున్న 'ఎల్లమ్మ'లో టైటిల్ రోల్ కీర్తి సురేషే అని ఫిల్మ్ సర్కిల్స్‌లో వార్త బలంగా వినిపిస్తున్నది. ఇప్పటికే 'దసరా' సినిమాలో తెలంగాణ మహిళగా అద్భుతంగా నటించారు కీర్తి. ఇప్పుడు 'ఎల్లమ్మ'గా ఆమె ఖరారైన మాట నిజమైతే.. రెండోసారి తెలంగాణ పడుచుగా కనిపిస్తారన్నమాట. వేణు యల్దెండి దర్శకత్వం వహించనున్న ఈ చిత్రం తెలంగాణ సంస్కృతి, నమ్మకాల నేపథ్యంలో సాగుతుందని తెలుస్తున్నది. వచ్చే నెలలోనే ఈ సినిమా షూటింగ్ మొదలుకానున్నదట.

## యుద్ధం, జూదం ఒకటే!

సంగీత్ శోభన్ హీరోగా రూపొందుతోన్న చిత్రం 'గ్యాంబ్లర్స్'. ప్రశాంతి చారులింగా కథానాయిక. కేఎస్‌కే చైతన్య దర్శకుడు. సునీత, రాజ్‌కుమార్ బృందావనం నిర్మాతలు. జూన్ 6న విడుదలకానుంది. టీజర్‌ని సోమవారం విడుదల చేశారు. 'యుద్ధం, జూదం ఒక్కటే. యుద్ధం ఎక్కడ మొదలుపెట్టాలో తెలియాలి. జూదం ఎక్కడ ఆపాలో తెలియాలి.' అంటూ సాగే సంభాషణతో ఈ టీజర్ మొదలైంది. ఇందులో సంగీత్‌శోభన్ ఓ గ్యాంబ్లర్‌గా కనిపించబోతున్నారని టీజర్ చూస్తే అర్థమవుతున్నది. సినిమాలోని ముఖ్యపాత్రలన్నీ టీజర్‌లో పరిచయమయ్యాయి. మిస్టరీ ఎంటైర్టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం తప్పకుండా అన్ని వర్గాలనూ అలరిస్తుందని మేకర్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. రాకింగ్ రాకేష్, పృథ్వీరాజ్ బన్న, సాయిశ్వేత, జస్విక, తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న .



## మీనాక్షి కవర్

ఫేస్ మ్యాగజైన్ కవర్ పేజీలో మెరిసిపోతోంది తెలుగమ్మాయి మీనాక్షి. ఈ ఏడాది వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ హిట్ సాధించడంతో ఈ ముద్దుగుమ్మ బిజీ అయిపోయింది. మీనాక్షి అనగనగ ఒక రాజులో నవీన్ పోలిశెట్టితో కలిసి కనిపించనుంది. ఇదే తరుణంలో మీనాక్షి బాలీవుడ్‌లోకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతోంది. మాడాక్ ఫిల్మ్స్ మీనాక్షి కోసం ఒక స్క్రిప్ట్‌ను సిద్ధం చేస్తోంది. ఇందులో హీరో ఎవరో ఇంకా వెల్లడించాల్సి ఉంది. మరోవైపు మీనాక్షి సోషల్ మీడియాల్లో తన ఫాలోవర్స్ ని నిరాశపరచడం లేదు. వరుసగా క్రేజీ మ్యాగజైన్ కవర్ షూట్లతోను మీనాక్షి అభిమానులను అలరిస్తోంది. తాజాగా ఫేస్ మ్యాగజైన్ కవర్ పేజీ కోసం అద్భుతమైన ట్రెడిషనల్ లెహంగాలో దర్శనమిచ్చింది. అయితే ఇది చూడటానికి సాంప్రదాయబద్ధంగా కనిపించినా థై స్లిట్ ఎలివేషన్ తో మోడ్రన్ టచ్ ని మీనాక్షి చూపించింది. జెన్ జెడ్ హీరోయిన్ మీనాక్షి కొత్త లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## తళతళ తారకలాగా...

ఎరుపు రంగు గౌనులో తళతళ తారకలాగా తళుక్కుమని ప్రత్యక్షమయ్యారు జాక్వెలిన్ ఫెర్నాండెజ్. ఫ్రాన్స్‌లో జరుగుతున్న 78వ కాన్స్ చిత్రోత్సవాల్లో ఆమె 'రెడ్ సీ ఫెస్టివల్'లో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించారు. అలాగే మహిళా నిర్మాతలు, నటులు, సాంకేతిక విభాగంలో ఉన్నవారు సినిమాలకు చేసిన కృషిని ప్రస్తావించే 'ఉమెన్ ఇన్ సినిమా' గాలాలో పాల్గొనే గౌరవం జాక్వెలిన్‌కి దక్కింది. ఇక భారతదేశం నుంచి ఈ వేడుకల్లో రెడ్ కార్పెట్ పై తళుక్కుమన్న తారల్లో హిందీ చిత్రం 'లాపతా లేడీస్'లో నటించిన నితాంశా గోయల్ తొలిసారి పాల్గొన్నారు.

గత ఏడాది గ్రాండ్ ప్రీ అవార్డు గెలుచుకున్న 'ఆల్ ఉయ్ ఇమాజిన్ యాజ్ లైట్'లో నటించిన ఛాయా కదమ్ ఆ 77వ చిత్రోత్సవాల్లో సందడి చేశారు. ఈ ఏడాదీ ఆమె కాన్స్ వెళ్లారు. ఇంకా భారతదేశం నుంచి డిజిటల్ కంటెంట్ క్రియేటర్ మాసూమ్ మీనావాలా, ఇండియన్%-%థాయ్ బ్యూటీ, 'మిస్ యూనివర్స్ థాయ్‌ల్యాండ్ సరాబురి' వీణ ప్రవీణర్ సింగ్, ఫ్యాషన్ ఇన్‌ఫ్లుయెన్సర్ సాక్షి సింద్వానీ పాల్గొన్నారు. 'తన్వీ ది గ్రేట్' స్క్రీనింగ్ కోసం హాజరైన ఆ చిత్రదర్శకుడు అనుపమ్ ఖేర్ కూడా రెడ్ కార్పెట్‌పై స్టైలిష్‌గా కనిపించారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.